మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 21 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada



## సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు ఎదురుదెబ్బ

### బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని సూచన



**న్యూఢిల్లీ, మార్చి 22 (ప్రజా మంటలు):** సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు ఎదురుదెబ్బ తగిలింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టునే ఆశ్రయించాలని సుప్రీం ధర్మాసనం సూచించింది. తన అరెస్ట్ చట్టవిరుద్ధమంటూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం విచారణ నిర్వహిం చింది. రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించి కవిత లేవనెత్తిన అంశాలను గతంలో విజయ్ మదన్ లాల్ కేసుకు సుప్రీం ధర్మాసనం జత చేసింది. మిగతా 2లో..

# కేజ్రీవాల్‌కు ఈడీ కస్టడీ

### - ఆరురోజులకు రౌస్ అవెన్యూ కోర్టు అనుమతి

- రూ.100 కోట్లు కాదు.. రూ.600 కోట్లు
- ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో భారీ మొత్తంలో చేతులు మారాయి
- కేసులో ప్రధాన సూత్రధారి కేజ్రీవాల్ మాత్రమే
- కేజ్రీవాల్‌ను కోర్టులో ప్రవేశ పెట్టిన అధికారులు
- దేశసేవకే నా జీవితం అంకితం: కేజ్రీవాల్
- అరెస్ట్‌పై సుప్రీంలో కేసు ఉపసంహరణ
- ఢిల్లీ సీఎం అరెస్ట్‌తో హస్తినలో ఉత్కంఠ
- అసెంబ్లీ సమావేశాలు రద్దు



**న్యూఢిల్లీ, మార్చి 22 (ప్రజా మంటలు):** లిక్కర్ కేసులో అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు రౌస్ అవెన్యూ కోర్టు ఆరు రోజుల కస్టడీ విధించింది. దీంతో ఈ నెల 28 వరకు కేజ్రీవాల్‌ను ఈడీ కస్టడీకి తీసుకుని విచారించనుంది. ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించి విచారణ నిమిత్తం గురువారం నాడు కేజ్రీవాల్ నివాసానికి వెళ్లిన ఈడీ అధికారులు.. రాత్రి వరకు విచారణ జరిపి ఆయన్ను అరెస్టు చేశారు. శుక్రవారం ఉదయం రౌస్ అవెన్యూ కోర్టులో కేజ్రీవాల్‌ను హాజరుపరిచారు. ఈ సందర్భంగా విచారణ నిమిత్తం కేజ్రీవాల్‌ను మిగతా 2లో..

## అరెస్టుపై సీఈసీని కలవాలని ఇండియా కూటమి నేతల నిర్ణయం



**న్యూఢిల్లీ, మార్చి 22 (ప్రజా మంటలు):** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేయడం చర్చ నీయాంశమైంది. ఈ అరెస్టును విపక్ష మిగతా 2లో..

## ప్రధాని మోదీకి భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం..

### - తొలి విదేశీ ప్రభుత్వాధినేతగా ఘనత



**థింపూ మార్చి 22 (ప్రజా మంటలు):** భారత ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం భూటాన్ అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ది డ్రూక్ గ్యాల్పో'ను అందుకున్నారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యేల్ వాంగ్‌చుక్ దీన్ని ప్రదానం చేశారు. దీంతో ఈ పురస్కారాన్ని అందుకున్న తొలి విదేశీ ప్రభుత్వాధినేతగా నిలిచారు. ఈ అవార్డును మోదీకి 2021లోనే ప్రకటించారు. ఇరుదేశాల సంబంధాలను బలోపేతం చేయడంతోపాటు కొవిడ్ సమయంలో 5 లక్షల టీకాలను అందజేయడం వంటి చర్యలకు గుర్తింపుగా ఇచ్చారు. ఈ అవార్డు అందుకోవడం గౌరవంగా ఉందని, దీన్ని 140 కోట్ల మంది భారతీయులకు అంకితం ఇస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ తోబ్గేతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. పునరుత్పాదక ఇంధనం, వ్యవసాయం, పర్యావరణం, పర్యటకం తదితర రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవడంపై అవగాహన కుదుర్చుకున్నారు. రెండు రోజుల అధికార పర్యటనకు ప్రధాని మోదీ శుక్రవారం ఉదయం భూటాన్‌కు చేరుకున్నారు. వాస్తవానికి నిన్ననే ఈ పర్యటన ప్రారంభం కావాల్సింది. అనివార్య కారణాలతో ఒకరోజు జాప్యం జరిగింది. 2014లో భారత ప్రధానిగా అధికారం చేపట్టినప్పటినుంచి ఈ దేశంలో పర్యటించడం ఇది మూడోసారి. థింపూలో భారత నిధులతో నిర్మించిన ఆస్పత్రిని ప్రారంభించనున్నారు.

## పునర్వినియోగం దిశగా కీలక అడుగు

### - 'రీయూజబుల్ లాంచ్ వెహికల్' ప్రయోగం సక్సెస్



**బెంగళూరు మార్చి 22 (ప్రజా మంటలు):** అంతరిక్షంలోకి ఉపగ్రహాలను ప్రయోగించిన వాహక నౌకలను మళ్లీ వినియోగించే ప్రక్రియలో ఇస్రో మరో ముందడుగు వేసింది. ఇస్రో తయారు చేసిన 'రీయూజబుల్ లాంచ్ వెహికల్' అటానమస్ ల్యాండింగ్ ప్రయోగాన్ని విజయవంతంగా చేపట్టింది. శుక్రవారం ఉదయం కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్ (ఏటీఆర్) దీనికి వేదికైంది. దీంతో దేశ సాంకేతిక సామర్థ్యాలను విస్తృతం చేసుకోవడంతో పాటు అంతరిక్ష యాత్రల ఖర్చును భారీగా తగ్గించుకునేందుకు ఆర్ఎల్‌వీ దోహదపడనుంది. రెక్కలతో తయారు చేసిన ఈ ఆర్ఎల్‌వీకి ఇస్రో 'పుష్పక్' గా నామకరణం చేసిన విషయం తెలిసిందే. గత ఏడాది ఆర్ఎల్‌వీ ఎల్ఈఎక్స్-01ను పూర్తి చేసిన ఇస్రో స్వతంత్ర ల్యాండింగ్‌లో పుష్పక్ సామర్థ్యాన్ని ఎల్ఈఎక్స్-02 ద్వారా మరోసారి పరీక్షించింది. ఐఏఎఫ్‌కు చెందిన చినూక్ హెలికాప్టర్‌లో ఆర్ఎల్‌వీని 4.5 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లి వదిలిపెట్టారు. అవరోధాలు సృష్టించినా వాటన్నింటినీ సరిదిద్దుకుంటూ నిర్దేశిత మార్గంలోకి వచ్చిన ఆర్ఎల్‌వీ స్వయంగా ల్యాండవడం విశేషం. అత్యంత కచ్చితత్వంతో రన్‌వేపై దిగిన ఈ వాహక నౌక.. బ్రేక్ పారాచూట్, ల్యాండింగ్ గేర్ బ్రేక్స్, నోస్ వీల్ స్టీరింగ్ సిస్టమ్

## అధికారం మత్తు లాంటిదే..

### - చట్టబద్ధ అరెస్టులపై మాట్లాడలేం
### - అన్నా హజారే సన్నాయి నొక్కులు



**న్యూఢిల్లీ, మార్చి 22 (ప్రజా మంటలు):** మద్యం విధానం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు కావడంపై ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే స్పందించారు. మద్యం అంశానికి దూరంగా ఉండాలని గతంలో పలుమార్లు హెచ్చరించానని చెప్పారు. కానీ, మరింత సంపాదించాలన్న ఉద్దేశంతో ఆయన ఏకంగా ప్రత్యేక విధానాన్నే తీసుకొచ్చారని తెలిపారు. కేజ్రీవాల్ అరెస్టును నిరసిస్తూ, పలు విపక్ష పార్టీలు ఆయనకు మద్దతు ప్రకటిస్తున్న తరుణంలో హజారే వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. కేజ్రీవాల్ గతంలో నాతో కలిసి పని చేశారు. మద్యానికి వ్యతిరేకంగా తన గళం వినిపించారు. అలాంటిది ఇవాళ మద్యం విధానాన్ని తీసుకొచ్చి చిక్కుల్లో పడ్డారు. ఆయన అరెస్టు కావడం చాలా బాధగా ఉంది. కానీ, ఇప్పుడేం చేయగలం. చట్టం ప్రకారం ఏది జరిగినా ఎదురుచెప్పలేం" అని హజారే పేర్కొన్నారు. 2011లో హజారే నేతృత్వంలో అవినీతి వ్యతిరేక ఉద్యమం జరిగింది. ఈ పోరాటం మిగతా 2లో..

## లోకసభ బరిలో మరో ఇద్దరు బీఆర్ఎస్ అభ్యర్థులు

- ఖరారు చేసిన కేసీఆర్
- మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి
- నాగర్ కర్నూల్ నుంచి ప్రవీణ్ కుమార్ పోటీ



**హైదరాబాద్, మార్చి 22 (ప్రజా మంటలు):** తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా గులాబీ జెండా పాతాల్సిందేనని భావిస్తున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వ్యూహ రచన చేస్తున్నారు. ఓ వైపు సిట్టింగ్ ఎంపీలు.. మరోవైపు ఎమ్మెల్యేలు, కీలక నేతలు కారు దిగి హస్తం, కాషాయ గూటికి వెళ్లిపోతున్న పరిస్థితిలో ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. మరోవైపు అభ్యర్థుల దొరక్క బీఆర్ఎస్ నానా తిప్పలు పడాల్సి వచ్చింది. దీంతో ఎమ్మెల్యేలుగా ఓడిన, మాజీ మంత్రులను.. ఇతర పార్టీల నుంచి వచ్చిన.. అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు ఆశించి భంగపడిన నేతలకు టికెట్లు ఇచ్చే పనిలో బీఆర్ఎస్ నిమగ్నమైంది. ఇప్పటికే పలువురు ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్.. తాజాగా మరో రెండు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. నాగర్ కర్నల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మెదక్ నుంచి మాజీ ఐఏఎస్ అధికారి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డికి టిక్కెట్లు ఖరారు చేశారు. ఈ ఇద్దరిలో ఒకరు ఐపీఎస్‌గా.. మరొకరు ఐఏఎస్‌గా పనిచేసిన వారు. ఇద్దరూ వారి వారి వృత్తుల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నవారే. ప్రవీణ్ కుమార్ వీఆర్ఎస్ తీసుకుని రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. బీఎస్పీలో చేరిన ఆయన్ను తెలంగాణ అధ్యక్ష పదవి కూడా వరించింది. అయితే.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తు విషయంలో నెలకొన్న విభేదాలతో బీఎస్పీకి రాజీనామా చేసి.. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మొదట్నుంచీ నాగర్‌కర్నూలు నుంచి పోటీచేయాలని భావించారు.. అనుకున్నట్లుగానే ఆయనకే టికెట్ దక్కింది. మెదక్ సీటు విషయానికొస్తే.. మొదట ఒంటేరు ప్రతాప్ రెడ్డిని ఫైనల్ చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇక మిగిలింది అధికారిక ప్రకటనే అని కూడా టాక్ నడిచింది. ఒంటేరు స్థానంలో మిగతా 2లో..


## ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకే కేంద్రం కుట్ర

### - కేజ్రీవాల్ అరెస్టుపై స్పందించిన మాజీ సీఎం కేసీఆర్



**హైదరాబాద్, మార్చి 22 (ప్రజా మంటలు):** దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టు రాజకీయ ప్రేరేపితమని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. ఆయన అరెస్టు..దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజుగా అభివర్ణిం చారు. ప్రతిపక్షాలను లేకుండా చేయాలనే ఏకైక లక్ష్యంతో భాజపా పనిచేస్తోందని విమర్శించారు. హేమంత్ సోరెన్, కవిత అరెస్టులు ఇందుకు నిదర్శనమన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటి చర్యలను భారాస తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. అక్రమ కేసులను వెనక్కి తీసుకొని, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మద్యం విధానంతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి ఆయన అధికార నివాసంలో ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో దర్యాప్తు సంస్థ చేపట్టిన ఈ చర్యను ఆప్ నేతలతో పాటు విపక్షాలు తీవ్రంగా ఖండించాయి.

## ప్రజా నాడి




## ధర్మపురిలో ఉప్పొంగిన భక్తి పారవశ్యం..

### ఘనంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

(రామ కిష్టయ్య సంగన భట్ల)





**ధర్మపురి మార్చ్ 22 (ప్రజా మంటలు) :** శివకేశవుల సన్నిధి, భక్తుల పాలిటి పెన్నిధిగా రాష్ట్రంలో పేరెన్నికగన్న హరిహర క్షేత్రమైన ధర్మపురి క్షేత్రంలో భక్తి పారవశ్యం పొంగి పొర్లింది. ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ (యోగ, ఉగ్ర), శ్రీవేంకటే శ్వర స్వాముల బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయాత్పూర్వం నుండే పిల్లా పాపలను చంకల్లో ఎత్తుకుని, మూటాముల్లె నెత్తిన ఉంచుకుని జానపద బాణీలలో పాటలు పాడుకుంటూ క్షేత్రానికి అరుదెంచి, పవిత్ర గోదావరినదిలో మంగళ స్నానాలను ఆచరించి దైవ దర్శనాలకు బారులుతీరి వివిధ ఆలయాల ముందు వేచియు న్నారు. అనంతరం ప్రత్యేక పూజాదులలో పాల్గొని స్వామికి పట్టెనా మాలు, కోరమీసాల సమర్పణ, కోడె మొక్కు ఆదిగా మొక్కులు చెల్లించు కున్నారు. తల నీలాలు సమర్పించుకున్నారు. దేవస్థాన ఆస్థాన పౌరోహితులు కందాళై పురుషోత్తమాచార్యులు, వేదపండితులు రమేశ శర్మ, ముత్యాల శర్మ, ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, నరసింహమూర్తి, రమణా చార్య, వివిధ అర్చకుల ఆధ్వర్యంలో దేవస్థానం ఏసీ, ఈఓ శ్రీనివాస్, జక్కు రవీందర్ నేతృత్వంలోని ఉత్సవ కమిటీ, సిబ్బంది పర్యవేక్షణలో ప్రత్యేక అర్చనలు చేశారు. మధ్యాహ్నం దేవాలయాలలో అళ్వారులకు బలిప్రదానం, అష్టదిక్పాలకులకు బలిప్రదానం, రాగ తాళ యుక్తంగా నిర్వహించారు. పట్టణ పురవీధులగుండా అందంగా అలంకరించిన ఉత్సవ మూర్తులను ఊరేగించారు. సుదర్శన, విశ్వక్సేన యాగం, సర్వదే వతా ఆవాహనయాగం, గరుడహెూమం, వ్యాహృతి హెూమాలు, బలి ప్రదాన హారతి, మంత్రపుష్పాది భగవత్సేవా కార్యక్రమాలను భక్తి శ్రద్ధ లతో నిర్వహించారు. బ్రహ్మోత్సవాల మూడవ రోజైన శుక్రవారం వేలాది మంది భక్తులు టిటిడి కల్యాణ మండపంలో దేవస్థానం పక్షాన మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

# కేజ్రీవాల్‌కు ఈడీ కస్టడీ

10 రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని ఈడీ కోరింది. కాగా,ఆరు రోజుల కస్టడీకి కోర్టు అనుమతించింది. ఈ నెల 28న మధ్యాహ్నం 2 గంటలకు కోర్టులో హాజరుపరచాలని ఆదేశించింది.అంతకుముందు మద్యం కేసులో కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు నేడు రౌజ్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చారు. ఆయనను 10 రోజుల పాటు కస్టోడియల్ రిమాండ్‌కు అప్పగించాలని దర్యాప్తు సంస్థ కోరింది. ఈ కేసులో కేజ్రీవాల్ ప్రధాన సూత్రధారి అని ఈడీ వాదనలు వినిపించింది. మద్యం విధానంతో వచ్చిన లాభాలను ఆమ్‌ఆద్మీ పార్టీ నిధుల కింద ఉపయోగించుకున్నట్లు ఆరోపించింది. దీనిపై ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం ఆరు రోజుల కస్టడీకి అనుమతిచ్చింది.

**రూ.100 కోట్లు కాదు.. రూ.600 కోట్లు**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కింగ్‌పిన్ కేజ్రీవాల్ అని ఇడి అధికారులు తెలిపారు. ఇది కేవలం వందకోట్ల వ్యవహారం కాదని, లంచాల్లో భాగస్వామ్యం కూడా తోడు కావడంతో ఈ మొత్తం కనీసం 600కోట్లు ఉంటుందని ఇడీ కోర్టుకు తెలియచేసింది. గురువారం రాత్రి అరెస్టయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు ప్రవేశపెట్టారు. ఈ కేసులో ప్రశ్నించేందుకు కేజ్రీవాల్‌ను 10 రోజులపాటు కస్టడీకి అప్పగించాలని జడ్జిని ఈడీ కోరింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుడిగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి 9:05 గంటలకు అరెస్టు చేశామని, 24 గంటల్లోపు అతడిని జడ్జి ముందు హాజరుపరిచినట్లు ఈడీ పేర్కొంది. రిమాండ్ కోరుతూ దరఖాస్తు ఇచ్చామని, అన్ని నిబంధనలు పాటించి కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశామని ఈడీ అధికారులు కోర్టుకు వెల్లడించారు. కేజ్రీవాల్ అరెస్టుపై బంధువులకు కూడా సమాచారం అందించామని, అరెస్టుకు సంబంధించిన ఆధారాలను 28 పేజీల్లో రాతపూర్వకంగా అందజేశామని వివరించారు. అరెస్టు పంచనామా కూడా తమ వద్ద ఉందని ఈడీ తరఫు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ కీలకమైన వ్యక్తి అని, కొందరు వ్యక్తులకు మేలు చేసేందుకు డబ్బులు అడిగారని రౌస్ అవెన్యూ కోర్టుకు ఈడీ వెల్లడించింది. అక్రమ మార్గంలో వచ్చిన ఈ డబ్బుని గోవా ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఉపయోగించిందని పేర్కొంది. మద్యం విధానం రూపకల్పనలో కేజ్రీవాల్‌కు ప్రత్యక్ష పాత్ర ఉందని, స్కామ్‌లో ప్రధాన వ్యక్తి ఆయనేనని తెలిపింది. ఇక ఈ కేసులోనే అరెస్టయిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ లభించలేదని న్యాయస్థానం దృష్టికి ఈడీ పేర్కొంది. ఈ కేసులో సహ నిందితురాలుగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వాంగ్మూలాన్ని కూడా తీసుకున్నామని ప్రస్తావించింది. ఆప్ మాజీ కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వద్ద పనిచేస్తున్నారని, కేజ్రీవాల్‌తో చాలా సన్నిహితంగా ఉండే విజయ్ నాయర్ మధ్యవర్తిగా వ్యవహరించారని ఈడీ పేర్కొంది. సౌత్ గ్రూప్ నుంచి కేజ్రీవాల్ డబ్బు డిమాండ్ చేశారని, ఈ విషయాన్ని నిరూపించడానికి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ఈడీ తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. రెండు పర్యాయాలు నగదు బదిలీ జరిగిందని వివరించారు. సౌత్ గ్రూప్‌కు లిక్కర్ పాలసీలో లబ్ధి చేకూర్చేందుకు ముడుపులు తీసుకున్నారని వివరించారు. లిక్కర్ పాలసీ రూపకల్పనలో భాగంగా ఎమ్మెల్సీ కవితను కేజ్రీవాల్ కలిశారని, కలిసి పని చేద్దామంటూ కవితతో సీఎం కేజ్రీవాల్ చెప్పారని ఈడీ పేర్కొంది. విజయ్ నాయర్ అరవింద్ కేజ్రీవాల్ కోసం పనిచేశారని, గోవా ఎన్నికల సమయంలో రూ.45 కోట్లు చేతులు మారాయని కోర్టుకు ఈడీ వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలలో ఫోన్ రికార్డ్స్ కూడా ఉన్నాయని రౌస్ అవెన్యూ కోర్టుకు ఈడీ తెలిపింది. విజయ్ నాయర్‌కు సంబంధించిన కంపెనీ నుంచి ఆధారాలు సేకరించామని, రూ.45 కోట్లు హవాలా మార్గంలో తరలించినట్టు తేలిందని, పెద్ద మొత్తంలో నిధులు వివిధ వ్యక్తుల ద్వారా చేతులు మారాయని వివరించింది. మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కీలక సూత్రధారి అని ఈడీ ఆరోపించింది. 'సౌత్ గ్రూప్' సంస్థకు, నిందితులకు మధ్య ఆయన మధ్యవర్తిగా వ్యవహరించారని పేర్కొంది. మద్యం కుంభకోణంలో అరవింద్ కేజ్రీవాల్ కింగ్‌పిన్. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అమలుకు 'సౌత్ గ్రూప్' సంస్థ నుంచి రూ.కోట్ల ముడుపులు అందుకున్నారు. పంజాబ్ ఎన్నికల కోసం ఆ సంస్థకు చెందిన కొందరు నిందితుల నుంచి రూ.100 కోట్లు డిమాండ్ చేశారు. రూ.45 కోట్ల ముడుపులను గోవా ఎన్నికల్లో ఉపయోగించారు. అవి నాలుగు హవాలా మార్గాల నుంచి వచ్చాయని ఈడీ తరఫు న్యాయవాదులు వాదించారు. అయితే ఇడి వాదనలను కేజ్రీవాల్ అడ్వకేట్ మను సింఘ్వి తీవ్రంగా ఖండించారు. ఆధారాలు లేని కేసులో అరెస్ట్ చేశారని అన్నారు. ఆధారాలు ఉంటే కస్టడీ ఎందుకని ప్రశ్నించారు.

**దేశసేవకే నా జీవితం అంకితం: కేజ్రీవాల్**

ఈ దేశానికి సేవ చేసేందుకు నా జీవితం అంకితం చేశానని తన అరెస్టుపై కేజ్రీవాల్ తొలిసారిగా స్పందించారు. జైల్లో ఉన్నా బయట ఉన్నా అది కొనసాగిస్తానని కోర్టు హాలుకు వెళ్తూ ఆయన మీడియాతో అన్నారు. తనపై మోపిన నిందను తొలగిస్తానని అన్నారు. సీఎం అరెస్టుతో ఢిల్లీ రాజకీయం వేడెక్కింది. ఈ కేసులో ఆయనకు రిమాండ్ విధించినా జైలు నుంచే పాలన కొనసాగిస్తారని ఇప్పటికే ఆప్ నేతలు వెల్లడించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కేజ్రీవాల్‌పై ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయనను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని పిటిషనర్ కోరారు. కేజ్రీవాల్ ఓ వ్యక్తి కాదు.. సిద్ధాంతమని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ పేర్కొన్నారు. ఆప్ శ్రేణులు ఆయన వెంటే ఉన్నాయని చెప్పారు. అరెస్టు నేపథ్యంలో ఆయన శుక్రవారం ఢిల్లీలోని కేజ్రీవాల్ నివాసానికి చేరుకుని మాట్లాడారు. అంతకుముందు ఆప్ నేతలు రో÷–డడెక్కారు. భాజపా కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. నిరసనలు చేపట్టిన మంత్రులు ఆతిశీ, సౌరభ్ భరద్వాజ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. సీఎం కుటుంబసభ్యులను గృహ నిర్బంధంలో ఉంచినట్లు ఢిల్లీ మంత్రి గోపాల్ రాయ్ ఆరోపించారు.

**అరెస్ట్‌పై సుప్రీంలో కేజ్రీవాల్ కేసు ఉపసంహరణ**

దిల్లీ మద్యం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలును ఉపసంహరించుకున్నారు. మనీలాండరింగ్ విచారణకు సంబంధించి కేజ్రీవాల్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని విచారించేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ప్రత్యేక సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించింది. ఈ విచారణ.. ట్రయల్ కోర్టులో రిమాండ్ ప్రొసీడింగ్స్‌తో క్లాష్ అవుతుందని సీఎం తరఫు న్యాయవాదులు అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. అందువల్ల పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతించాలని కోరారు.మరోవైపు కేజ్రీవాల్ కుటుంబాన్ని గృహ నిర్బంధంలో ఉంచినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ నేత, దిల్లీ మంత్రి గోపాల్ రాయ్ అన్నారు. సీఎం కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న తమను అడ్డుకుంటున్నారని చెప్పారు. వారిని గృహనిర్బంధంలో ఉంచారని, ఏ చట్టం ప్రకారం తనను అడ్డుకుంటున్నారో చెప్పాలని పోలీస్ అధికారులను ప్రశ్నించారు. గతంలోనూ రాజకీయాలలో అరెస్టులు జరిగాయని.. కానీ ఇలా ఎన్నడూ జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'సిట్టింగ్ సీఎంను కేంద్ర ప్రభుత్వం అరెస్టు చేయడం ఇదే తొలిసారి. జార్ఖండ్ ముఖ్యమంత్రి కూడా అరెస్టుకు ముందే రాజీనామా చేశారు. దేశ చరిత్రలో లోక్‌సభ ఎన్నికల ప్రకటన తర్వాత సీఎం అరెస్టు అవడం ఇదే తొలిసారి. జాతీయ పార్టీ జాతీయ కన్వీనర్‌ను అరెస్టు చేశారు. అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు బీజేపీ రాజకీయ కుట్ర. జెడ్‌ప్లస్ కేటగిరీ ఉన్న కేజ్రీవాల్‌కు భద్రత గురించి ఆందోళన చెందుతున్నాం.'

**ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు రద్దు**

దిల్లీ మద్యం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు కావడంతో దేశ రాజధానిలో ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం దిల్లీ అసెంబ్లీ విడుదల చేసిన బులెటిన్‌లో సభను రద్దు చేయాలని స్పీకర్ ఆదేశించారు. మార్చి 27న ఉదయం 11 గంటలకు సభ తదుపరి సమావేశం జరుగుతుందని వెల్లడించారు. సీఎం అరెస్ట్ కారణంగా దిల్లీ అసెంబ్లీ సమావేశాలు రద్దయ్యాయి. మార్చి 16న దిల్లీ అసెంబ్లీలో మందుల కొరత, ఆసుపత్రులు, మొహల్లా క్లినిక్‌లలో వైద్య పరీక్షలు చేయకపోవడం వంటి సమస్యలను పరిష్కరించేందుకు తీర్మానం చేశారు. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరించాలని మార్చి 22న జరిగే తదుపరి సమావేశంలో నివేదికను సమర్పించాలని ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్‌ను సభ ఆదేశించింది. సీఎం అరెస్టుకు వ్యతిరేకంగా ఆప్ నేతలు, మద్దతుదారులు డీడీయూ మార్గ్‌లోని పార్టీ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. మధ్యంతర రక్షణ కోసం కేజ్రీవాల్ చేసిన అభ్యర్థనను దిల్లీ హైకోర్టు తిరస్కరించింది. దీంతో విచారణకు ఈడీ సిద్ధమైంది. సుదీర్ఘ విచారణ అనంతరం కేజ్రీవాల్ ను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. గురువారం రాత్రి తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించి అత్యవసర విచారణను కోరారు. అవినీతికి వ్యతిరేకంగా అన్నా హజారే ఉద్యమంలోంచి పుట్టిన పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ. అతి తక్కువ సమయంలోనే దేశ రాజధాని దిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో పాటు పంజాబ్ లోనూ పాగా వేసింది. అంతే కాదండోయ్.. జాతీయ పార్టీ హోదానూ కైవసం చేసుకుంది. అవినీతి వ్యతిరేక ఉద్యమంతో ఎంత వేగంగా ప్రజలను ఆకట్టుకుందో అంతే వేగంగా అవినీతి ఆరోపణల్లో ఆ పార్టీ కూరుకుపోవడం దేశ రాజకీయాల్లో సంచలనంగా మారింది.

## అరెస్టుపై సీఈసీని కలవాలని ఇండియా కూటమి నేతల నిర్ణయం

'ఇండియా' కూటమి నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ క్రమంలోనే వీరు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలవనున్నారు.లోక్‌సభ ఎన్నికల వేళ దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఫిర్యాదు చేసేందుకు ఇండియా కూటమి నేతలు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్‌తో భేటీ కానున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ సాయంత్రం లేదా శనివారం వారు సీఈసీతో సమావేశం కానున్నట్లు సమాచారం. కాంగ్రెస్, టీఎంసీ, సీపీఎం, డీఎంకే, ఎన్‌సీపీ, ఎస్పీ, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొనున్నారు. కాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడంపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ భాజపాపై విరుచుకుపడ్డారు. దీనిని ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడిగా పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం చేయిస్తున్న ఈ చర్యలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. 'ప్రతిపక్షాలకు చెందిన ముఖ్యమంత్రులను లక్ష్యంగా చేసుకుని అరెస్టు చేయడం దారుణం. ఇది ప్రజాస్వామ్యంపై జరుగుతున్న దాడి. భాజపాతో సంబంధాలు ఉన్నవారు ఎన్ని అక్రమాలు చేసినా వారికి శిక్ష పడదు. సీబీఐ, ఈడీ దర్యాప్తులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులైనా భాజపాతో జత కడితే వారిపై ఏ కేసూ ఉండదు' అని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.మనీలాండరింగ్ కేసుకు సంబంధించి కేజ్రీవాల్‌ను నిన్న సాయంత్రం అరెస్టు చేశారు. అరెస్టయిన కొద్ది నిమిషాలకే కేంద్రాన్ని, భాజపాను విమర్శిస్తూ కీలక ప్రతిపక్ష నేతలు సామాజిక మాధ్యమాల్లో పోస్టుల ద్వారా తమ వ్యతిరేకతను తెలిపారు. ఎన్నికల సమయంలో దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఇలా టార్గెట్ చేయడం తప్పు, రాజ్యాంగ విరుద్ధం. ఈవిధంగా రాజకీయాల స్థాయిని తగ్గించడం ప్రధానమంత్రికి సరికాదు అని ప్రియాంక గాంధీ ఎక్స్‌లో రాసుకొచ్చారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకొని కేంద్ర ఏజెన్సీలను దుర్వినియోగం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ అరెస్టుతో భాజపా అధికారం కోసం ఎంతవరకైనా దిగజారుతుందన్నది తెలుస్తోంది అని శరద్ పవార్ అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థల దుర్వినియోగంపై భారత కూటమి భాజపాకు తగిన సమాధానం చెబుతుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు.మీడియాతో సహా అన్ని సంస్థలను కబ్జా చేయడం, పార్టీలను చీల్చడం, కంపెనీల నుంచి డబ్బులు దండుకోవడం, ప్రధాన ప్రతిపక్షం ఖాతాలను స్తంభింపజేయడం వంటివి చేయడమే కాక, ఇప్పుడు ముఖ్యమంత్రుల అరెస్టు కూడా సర్వసాధారణమైపోయింది అని రాహుల్ గాంధీ అన్నారు.తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పందిస్తూ ప్రతిపక్ష నాయకులను భాజపా కనికరం లేకుండా హింసిస్తుంది. ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కొనేందుకు ఆ పార్టీ సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.మద్యం పాలసీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తొమ్మిదోసారి విచారణకు సమన్లను దాటవేయడంతో ఈడీ ఆయనను అరెస్టు చేసింది. ఈ కేసులో కేజ్రీవాల్‌కు దిల్లీ హైకోర్టులోనూ ఊరట లభించలేదు. అరెస్టు నుంచి మినహాయింపు ఇచ్చేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ప్రస్తుతం ఈ కేసు పురోగతిలో ఉన్నందున ఇందులో తాము జోక్యం చేసుకోలేమని చెప్పింది.

# అధికారం మత్తు లాంటిదే..

నుంచే ఆమ్‌ఆద్మీ పార్టీ ఆవిర్భవించింది. హజారే మాత్రం మొదటి నుంచి పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. పలు అంశాల్లో బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. కానీ, ఆయనకు కేజ్రీవాల్ ఎలాంటి కౌంటర్లు ఇచ్చేవారు కాదు.ఢిల్లీ మద్యం విధానం గురించి అన్నాహజారే గతంలోనూ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. ఈ మేరకు తన బాధను వివరిస్తూ 2022లో సీఎం కేజ్రీవాల్‌కు లేఖ కూడా రాశారు. " మీరు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నేను రాస్తున్న మొదటి లేఖ ఇది. మీ ప్రభుత్వం తీసుకొచ్చిన మద్యం విధానం గురించి తెలిసి చాలా బాధనిపించింది. మద్యం లాగానే అధికారం కూడా మత్తునిస్తుంది. మీరు అధికారం మత్తులో ఉన్నట్లు కనిపిస్తోంది" అని ఆ లేఖలో పేర్కొన్నారు. తాజాగా ఆ లేఖ వైరల్ అవుతోంది.

## లోకసభ బరిలో మరో ఇద్దరు బీఆర్ఎస్ అభ్యర్థులు

వెంకట్రామిరెడ్డిని ప్రకటించేసింది. ఉమ్మడి మెదక్ జిల్లాతో ఈయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఉమ్మడి మెదక్‌కు కలెక్టర్‌గా, ఇంచార్జీ కలెక్టర్‌గా కూడా పనిచేసిన అనుభవం ఉంది. దీంతోపాటు కేసీఆర్‌కు అత్యంత ఆప్తుడిగా కూడా ప్రత్యేక గుర్తింపు ఉంది. మరోవైపు.. వెంకట్రామిరెడ్డికి టికెట్ దక్కడంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కీలక పాత్ర పోషించినట్లుగా తెలుస్తోంది. ఇదే స్థానం నుంచి బీజేపీ నుంచి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పోటీ చేస్తుండగా.. కాంగ్రెస్ నుంచి ఎవరనే విషయం ఇంకా తేలలేదు. ఇప్పటి వరకూ అభ్యర్థుల జాబితా ఇలావుంది. చేవెళ్ల : కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాబాద్, వరంగల్ : డాక్టర్ కడియం కావ్య, మల్కాజ్‌గిరి : రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ : ఆత్రం సక్కు, జహీరాబాద్ : గాలి అనిల్ కుమార్, నిజామాబాద్ : బాజిరెడ్డి గోవర్ధన్,
కరీంనగర్ : బోయినిపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి : కొప్పుల ఈశ్వర్, మహబూబ్ నగర్ : మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం : నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ : మాలోత్ కవిత, మెదక్ : వెంకట్రామిరెడ్డి నాగర్ కర్నూలు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు పోటీ చేస్తున్నారు. నల్లగొండ,భువనగిరి,సికింద్రాబాద్, హైదరాబాద్ అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది.

## సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవితకు ఎదురుదెబ్బ

రాజ్యాంగ ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను మాత్రమే విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. 6 వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లాలని పిటిషనర్‌కు సూచించింది. బెయిల్ తాము ఇవ్వలేమని, ఎవరైనా కింది కోర్టును మొదట ఆశ్రయించాల్సిందేనని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కవిత కేసు జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ జరిగింది. కవిత తరపున కపిల్ సిబల్ (ఐజూతి ÷ూతిశిజీ) వాదనలు వినిపించారు. కాగా.. ఈడీ అరెస్టును సవాల్ చేస్తూ కవిత పిటిషన్ దాఖలు చేశారు. క్రిమినల్ ప్రొసీడింగ్స్ క్వాష్ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది. ఇప్పటికే ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అరెస్ట్‌ను సవాల్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై ఇవాళ విచారణ జరిగింది. ఇదే కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను సైతం ఈడీ అరెస్టు చేసింది. కేజ్రీవాల్ అరెస్ట్ పై అత్యవసర విచారణకి సుప్రీంకోర్టు అంగీకరించింది.

## పునర్వినియోగం దిశగా కీలక అడుగు

సాయంతో తనకు తానే ఆగిపోయింది.ఆర్ఎల్‌వీ ల స్వతంత్ర ల్యాండింగ్‌కు కావాల్సిన నావిగేషన్, కంట్రోల్ సిస్టమ్స్, ల్యాండింగ్ గేర్, డిసిలరేషన్ సిస్టమ్స్‌లో దేశీయంగా అభివృద్ధి చేసిన సాంకేతికతల సామర్థ్యం ఈ ప్రయోగంతో మరోసారి నిరూపితమైంది. ఎల్ఈఎక్స్–01లో ఉపయోగించిన బాడీ, ఫ్లైట్ సిస్టమ్స్‌నే తాజా ప్రయోగంలోనూ వాడారు. దీంతో హార్డ్‌వేర్, ఫ్లైట్ సిస్టమ్స్ పునర్వినియోగ సామర్థ్యం సైతం తాజా ప్రయోగంతో నిరూపితమైంది. ఎల్ఈఎక్స్–01 పరిశీలనల అనంతరం అధిక లోడ్‌ను తట్టుకునేలా ఎయిర్‌ఫ్రేమ్ స్ట్రక్చర్, ల్యాండింగ్ గేర్‌ను ఈసారి బలోపేతం చేసినట్లు ఇస్రో తెలిపింది.ఈ మిషన్‌ను ఇస్రో ఇనర్షియల్ సిస్టమ్స్ యూనిట్, లిక్విడ్ ప్రొపల్షన్ సిస్టమ్ సెంటర్‌తో కలిసి విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ విజయవంతంగా చేపట్టింది. ఐఏఎఫ్, ఏడీఈ, ఏడీఆర్‌డీఈ, సీఈఎంఐఎల్‌ఏసీ తమ వంతు సహకారాన్ని అందించాయి. ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఈ సందర్భంగా శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ధర్మపురిలో ఉప్పొంగిన భక్తి పారవశ్యం..

## ఘనంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

నిర్వహించిన ఉచిత అన్నదానాన్ని వినియోగించుకున్నారు.

**అలరించిన ఆధ్యాత్మిక ప్రవచనం**

ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల కల్యాణోత్సవం, తదనంతరం శేషప్ప కళా వేదిపై శృంగగిరి పీఠాధిపతి ఆస్థాన పౌరాణికులు బాచంపెల్లి సంతోష్ కుమార శర్మ శేషప్ప కళా వేదికపై గావించిన ఆధ్యాత్మిక పౌరాణిక వ్యాఖ్యానం, ప్రవచనం ఆబాల గోపా లాన్ని అలరించింది. శుక్రవారం రాత్రి స్థానిక దైవాలు రాత్రి 8 గంటలకు దేవస్థానంలో బలిహర ణాలు నిర్వహించిన అనంతరం కల్యాణానంతర కార్యక్రమంలో అంతర్భాగంగా, అశ్వవాహనారూఢులైన యోగానంద, ఉగ్ర నార సింహ మూర్తులను పుర వీధుల గుండా ఊరేగించారు. ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలలో అంతర్భాగంగా శ్రీయోగా నంద, ఉగ్ర నారసింహ, శ్రీవేంకటేశ్వర స్వాముల తెప్పోత్సవ, డోలో త్సవాలు ఈనెల 24, 25, 26 తేదీలలో జరగనున్నాయి.

**అలరించిన హరికథా గానం**

స్వామి వారల కల్యాణోత్సవం సందర్భంగా దేవస్థానంలో శేషప్ప కళా వేదికపై ప్రముఖ హరికథకులు శ్రీ రాభట్టర్ భాగవతార్ చే నిర్వహించ బడిన రుక్మిణీ కల్యాణం హరికథ అలరించింది. కొంటికెర్ల రామయ్య శర్మ, రాజేశం వాద్య సహకారం అందించి ప్రశంసా పాత్రులు అయినారు.

**కల్యాణం ద్వారా దేవస్థాన ఆదాయం**

బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఉగ్ర, యోగానంద, నరసింహ, వేంకటేశ్వర స్వామి వారల కల్యాణోత్సవం సందర్భంగా దేవస్థానానికి టికెట్ల ద్వారా 2,29,216 రూపాయలు, ప్రసాదాల ద్వారా 1,23,000 రూపాయలు, అన్నదానం ద్వారా 64,439 రూపాయలు, మొత్తం 4,16,655 రూపాయల నికర ఆదాయం లభించి నట్లు ఈఓ శ్రీనివాస్ సంకటాల తెలిపారు.

# అవి డ్రగ్స్ కాదు.. రొయ్యల మేత

**- కంటెయినర్‌లో ఉన్నది ఈస్ట్ - బ్రెజిల్ నుంచి కొనుగోలు చేశాం**

**- సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్టు యాజమాన్యం వెల్లడి**

**- విశాఖ మాదకద్రవ్యాల కేసులో కీలక మలుపు**

విశాఖపట్టణం (ప్రజా మంటలు): వైజాగ్ డ్రగ్స్ కంటైనర్ కేసు కీలక మలుపు తిరిగింది. కంటైనర్‌లో ఉన్న స్టాక్ డ్రగ్స్ కాదని సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్టు యాజమాన్యం తెలుపుతోంది. రొయ్యల మేత కోసం బ్రెజిల్‌లో ఈస్ట్ కొనుగోలు చేశామని.. కంటైనర్‌లో ఎలాంటి డ్రగ్స్ లేవని స్పష్టం చేసింది. కంటైనర్‌లో డ్రగ్స్ లేవని నిరూపిస్తామని స్పష్టం చేసింది. సీబీఐ విచారణకు పూర్తిగా సహకరిస్తామని తెలిపింది. అయితే, ఇప్పటికే పలు దఫాలుగా డ్రగ్ డిటెక్షన్ పరీక్షలు చేసిన సీబీఐ అధికారులు.. మరోసారి పరీక్షలు చేయనున్నారు. మెజిస్ట్రేట్ ఎదుట 140 శాంపిల్స్‌ను పరీక్షించనున్నారు. రిపోర్టు వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోవాలని సీబీఐ అధికారులు భావిస్తున్నారు. కంటైనర్‌లో ఉన్నవి డ్రగ్స్ అని నిర్ధారణ అయితే వీరభద్రరావు, కోటయ్య చౌదరిని సీబీఐ అదుపులోకి తీసుకునే అవకాశం ఉంది. కాగా, వైజాగ్ సీపోర్టులో డ్రగ్స్ బయటపడ్డ కేసులో సీబీఐ అధికారుల విధి నిర్వహణకు లోకల్ అధికారులు ఆటంకం కలిగించారని జరుగుతున్న ప్రచారంపై వైజాగ్ సీపీ రవిశంకర్ స్పందించారు. దర్యాప్తును ప్రభుత్వ అధికారులు అడ్డుకున్నారన్నది అవాస్తవమని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసును పూర్తిగా సీబీఐ దర్యాప్తు చేస్తుందని తెలిపారు. ఇంటర్‌పోల్ సమాచారంతో సీబీఐ సోదాలు నిర్వహించిందని వైజాగ్ సీపీ వెల్లడించారు. సీబీఐ అధికారుల వినతితోనే లోకల్ అధికారులు అక్కడికి వెళ్లారని తెలిపారు. నార్కోటిక్స్‌పై విశాఖ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారని ఆయన పేర్కొన్నారు. వేల ఎకరాల్లో గంజాయి పంటను ధ్వంసం చేశామని తెలిపారు. విద్యాసంస్థల్లో తరచూ సోదాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిందితులను ఎప్పటికప్పుడు అరెస్టు చేస్తున్నామని చెప్పారు.

## బీజేపీ నాలుగో విడత జాబితా

**- తమిలనాడు విరుధు నగర్ నుంచి నటి రాధిక పోటీ**

న్యూఢిల్లీ (ప్రజా మంటలు): సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో భారతీయ జనతా పార్టీ స్పీడ్ పెంచింది. తమ పార్టీ అభ్యర్థులను వరుసగా ప్రకటిస్తోంది. ఇప్పటికే మూడు విడతలుగా 275 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసిన బీజేపీ.. ఇప్పుడు నాలుగో విడత అభ్యర్థులను ప్రకటించింది. నాలుగో విడతలో 15 మంది ఎంపీ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఈ జాబితాలో ముఖ్య నేతలతో పాటు.. ఊహించని వ్యక్తులకు కూడా టిక్కెట్ దక్కింది. తమిళనాడులో సీనియర్ నటి రాధికా శరత్ కుమార్‌కు బీజేపీ ఎంపీ టికెట్ ఇచ్చింది. విరుధునగర్ నుంచి ఆమె ఎంపీగా ఎన్నికల బరిలో నిలవనున్నారు. 1. పుదుచ్చేరి – ఏ. నమశివాయం 2. తిరువల్లూర్(ఎస్సీ) – పోన్ వి బాలగణపతి 3. చెన్నై నార్త్ – ఆర్.సి పాల్ కనగరాజ్ 4. నమక్కల్ – కే.పీ. రామలింగం 5. తిరుప్పూర్ – ఏ.పీ మురుగనందం 6. పొల్లాచి – కే. వసంతరాజన్ 7. కరుర్ – వి.వి సెంతిల్‌నాథన్ 8. చిదంబరం (ఎస్సీ) – పి. కాత్యాయిని 9. నాగపట్టినమ్ – ఎస్.జి.ఎం రమేష్ 10. తంజావూర్ – ఎం. మురుగనందం 11. శివగంగ – దేవనాథన్ యాదవ్ 12. మదురై – ప్రొఫెసర్ రామ శ్రీనివాసన్ 13. విరుధునగర్ – రాధికా శరత్ కుమార్ 14. టెన్‌కాశి (ఎస్సీ) – బి. జాన్ పాండియన్ 15. తిరువన్నమలై – ఏ. అశ్వద్ధామన్

## దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు

**- మరో ఐదుగురు ఎమ్మెల్యేలకు కూడా - ఎన్నికల్లో తప్పుడు అఫిడవిట్లు**

హైదరాబాద్, మార్చి 22 (ప్రజా మంటలు): ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా ఆరుగురు ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ఎన్నికల అఫిడవిట్లు తప్పుగా సమర్పించారని ప్రత్యర్థులు పిటిషన్లు వేశారు. దానం నాగేందర్ ఎన్నికను రద్దు చేయాలంటూ ఆయన ప్రత్యర్థి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ ఓటర్లను ప్రలోభపెట్టారని పిటిషనర్ తరపున సుంకర నరేశ్ కోర్టుకు తెలిపారు. ఓటర్లకు డబ్బులు పంచడంతో పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. ఆయన సతీమణి పేరు మీద ఉన్న ఆస్తుల వివరాలను నామినేషన్ పత్రాల్లో పేర్కొనలేదన్నారు. వాదనలు విన్న హైకోర్టు.. వివరణ ఇవ్వాలంటూ దానం నాగేందర్‌కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెల 18కి వాయిదా వేసింది. దానంతోపాటు పలువురు ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. కోవా లక్ష్మి, మాగంటి గోపీనాథ్, కూనంనేని సాంబశివరావు, మధుసూదన్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డికి నోటీసులు పంపింది. వీరంతా ఎన్నికల్లో తప్పుడు అఫడవిట్లు సమర్పించారని హైకోర్టులో వేర్వేరు పిటిషనలు దాఖలయ్యాయి.


# ఎన్నికల నేపథ్యంలో ప్రవేశ పరీక్షల్లో మార్పులు

**మే 7, 8వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు**

**మే 9,10,11వ తేదీల్లో ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు**

**జూన్ 5, 6వ తేదీల్లో ఐసెట్ పరీక్ష**

హైదరాబాద్, మార్చి 22 (ప్రజా మంటలు):



లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో జరగాల్సిన పలు ఎంట్రన్స్ టెస్టుల తేదీల్లో మార్పులు జరిగాయి. తెలంగాణ ఎంసెట్ పరీక్షను షెడ్యూల్ కంటే ముందుగానే నిర్వహించాలని ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. అలాగే ఐసెట్ పరీక్షను ఒక్క రోజు పోస్ట్‌పోన్ చేసింది. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఎప్‌సెట్ పరీక్షలు మే 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగాల్సి ఉంది. కానీ తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలు మే 13వ తేదీన జరగనున్నాయి. పరీక్షలకు, ఎన్నికల తేదీకి ఒక్క రోజు మాత్రమే గ్యాప్ ఉండటంతో గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని భావించిన తెలంగాణ ఉన్నత విద్యామండలి ఎప్ సెట్ తేదీల్లో మార్పులు చేసింది. మే 7, 8వ తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. మే 9,10,11వ తేదీల్లో ఇంజనీరింగ్ విభాగం పరీక్షలు నిర్వహించనున్నారు.ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 4, 5వ తేదీల్లో ఐసెట్ పరీక్షలు జరగాల్సి ఉంది. కానీ జూన్ 4వ తేదీన పార్లమెంటు ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో ఒక రోజు ఆలస్యంగా ఐసెట్ పరీక్ష నిర్వహించాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. దీని ప్రకారం.. జూన్ 5, 6వ తేదీల్లో ఐసెట్ పరీక్ష జరగనుంది.

# అమేథీ,రాయబరేలీలను వదులుకున్నట్లేనా ?

## ఆసక్తి చూపని రాహుల్, ప్రియాంకలు

## కాంగ్రెస్ జాబితాలో కానరాని వీరి పేర్లు

న్యూఢిల్లీ, మార్చ్ 22 (ప్రజా మంటలు) :
కాంగ్రెస్ జాబితాలు విడుదలవుతున్నా ప్రధాన స్థానాల్లో మాత్రం అభ్యర్థులు ఎవరన్నది కొలిక్కి రావడం లేదు. ఇందులో యూపిలోని రాయబరేలి, అమేథీ స్థానాలు ఉన్నాయి. తాజా జాబితాలో కూడా ఈ స్థానాలపై స్పష్టత రాలేదు. రాహుల్ కూడా మళ్లీ వయనాడ్‌నే ఎంచుకున్నారు. ప్రియాంక రాయబరేలి నుంచి పోటీకి దిగుతారని ప్రచారం సాగింది. అయినా స్పష్టత రావడం లేదు. అమేథీ, రాయ్‌బరేలీ.. ఈ పేర్లు వినగానే గాంధీల కుటుంబమే గుర్తుకువస్తుంది. ఉత్తరప్రదేశ్‌లోని అత్యంత కీలకమైన ఈ రెండు నియోజకవర్గాలు తొలి నుంచీ గాంధీల కుటుంబానికి కంచుకోటలుగా నిలుస్తూ వచ్చాయి. అయితే ఇప్పుడు వీటికి బీటలు వారాయి. నియోజకవర్గాలపై గాంధీల పట్టు చేజారుతున్నది. ఈ రెండు స్థానాలలో ఈసారి రాయబరేలీ నుంచి ప్రియాంక గాంధీ, అమేథీ నుంచి రాహుల్‌గాంధీ బరిలోకి దిగుతారని అందరూ భావిస్తుండగా.. వారు మాత్రం నిరాసక్తత చూపుతున్నట్టు పార్టీ వర్గాలు పేర్కొంటు న్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో అమేథీలో బీజేపీ నాయకురాలు స్మృతీ ఇరానీ చేతిలో రాహుల్‌గాంధీ ఘోర పరాజయం పాలయ్యారు. ఈ క్రమంలో ఈసారి మళ్లీ అక్కడ పోటీచేసేందుకు ఆయన వెనుకడుగు వేస్తున్నారు. ఇక రాయబరేలి నుంచి వరుసగా ఐదుసార్లు లోక్‌సభ ఎన్నికైన సోనియాగాంధీ.. ఈ సారి లోక్‌సభ బరి నుంచి తప్పుకున్నారు. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో రాజస్థాన్ నుంచి గెలుపొందారు. దీంతో రాయబరేలీ స్థానం నుంచి ఈసారి ఆమె కుమార్తె ప్రియాంక వాద్రాను బరిలోకి దించాలని కాంగ్రెస్ ఉత్తరప్రదేశ్ కమిటీ తీర్మానం చేసింది. అయితే ప్రియాంక మాత్రం అందుకు ఆసక్తి చూపడం లేదని సమాచారం. అమేథీ నియోజకవర్గం 1967 నుంచి గాంధీలకు పెట్టనికోటగా ఉన్నది. ఇందిరాగాంధీ చిన్న కుమారుడు సంజయ్ గాంధీ 1980లో అమేథీ నుంచి గెలుపొందారు. ఆయన మరణించిన తరువాత రాజీవ్‌గాంధీ 1981లో జరిగిన ఉప ఎన్నికలో విజయం సాధించారు. ఆయన 1991లో హత్యకు గురయ్యేవరకు ఈ స్థానానికి ప్రాతినిధ్యం వహించారు. అనంతరం సోనియాగాంధీ 1999లో గెలుపొందగా, 2004లో రాహుల్‌గాంధీ ఈ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 2019 వరకు రాహుల్ ఈ సీటుకు ప్రాతినిధ్యం వహించారు. ఆయన మొదటిసారిగా బీజేపీ అభ్యర్థి స్మృతి ఇరానీ చేతిలో 55వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. అయితే ఈ పరిస్థితిని గమనించే ఆయన గత ఎన్నికల్లో కేరళలోని వయనాడ్ నుంచి కూడా పోటీ చేసి అక్కడ గెలుపొందారు. ఇప్పుడు కూడా అక్కడి నుంచే బరిలోకి దిగుతున్నారు. అమేథీ, రాయబరేలీలో బిజెపిదే విజయమని నేతలు ప్రకటిస్తున్నారు. దీంతో వారు గెలుస్తారా లేదా అన్న అనుమానాలు బలపడ్డాయి. దీంతో వారు పోటీకి దిగుతారా లేదా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ఇక్కడి నుంచి ఎవరిని దింపుతుందన్న చర్చ సాగుతోంది.

# జలమే మానవాళికి జీవనాధారం

## ప్రపంచ జల దినోత్సవం వేళ నీటి సమస్యలు

## కర్నాటక ఉదంతం మేలుకొలుపు కావాలి

బెంగళూరు, మార్చ్ 22 (ప్రజామంటలు):
బెంగళూరులో నీటి సమస్య తీవ్రం కావడంతో మనమెంతగా దూరదృష్టి లేకుండా మనుగడ సాగిస్తున్నామో అర్థం చేసుకోవచ్చు. నీటి వనరులను ధ్వసం చేయడం, చెరువుల, కాలువను ధ్వసం చేయడం వల్ల తీరని నీటి సమస్యను ఎదుర్కొంటున్నాం. తాగడానికి నానా తంటాలు పడుతున్నాం. కర్నాటక పరిస్థితులు మనకు ఓ హెచ్చరిక కావాలి. నీరు లేనిదే సమస్త జీవ కోటికి మనుగడ లేదు. అసలు జీవ పరిణామం ప్రారంభమైందే సముద్ర గర్భంలో అనే విషయం తెలిసిందే. ఒకప్పుడు పుష్కలంగా లభించే మంచి నీటిని అభివృద్ధి పేరిట కలుషితం చేస్తున్నాం. అవసరానికి మించి వాడుతూ వాటిని వృథా చేస్తున్నాం. దీంతో సమీప భవిష్యత్తులో నీటి కోసం యుద్ధాలు జరిగే రోజులు కూడా రానున్నాయనడంలో ఆశ్చర్యమేమీ లేదంటే అతిశయోక్తి కాదేమో. ఈ పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతోనే ఐక్యారాజ్య సమితి 'ప్రపంచ జల దినోత్సవం' అంటే వరల్డ్ వాటర్ డే ను నిర్వహిస్తున్నది. ప్రతియేటా మార్చి 22న దీనిని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. వరల్డ్ వాటర్ డే.. పది ఆసక్తికర విషయాలు గగమనించాలి. ప్రపంచంలో నేడు ప్రతి ముగ్గురిలో ఒకరికి శుద్ధమైన తాగునీరు దొరకడం లేదు. 2050 నాటికి భూమి మీద నివసిస్తున్న వారిలో సుమారు 5.7 బిలియన్ల అంటే 500 కోట్ల మంది సంవత్సరానికి ఒక నెల పాటు నీటి కొరత ఎదుర్కొన నున్నారని అంచనా. మంచి నీటి సరఫరా, పారిశుధ్యం సక్రమంగా ఉంటే ప్రతి యేటా 3,60,000 వేల మంది శిశువుల ప్రాణాలను కాపాడుకోవచ్చు. గ్లోబల్ వార్మింగ్‌ను పూర్వస్థాయి కంటే 1.5 డిగ్రీల సెల్సియస్‌కు పరిమితం చేస్తే వాతావరణ ప్రేరిత నీటి ఒత్తిడిని 50 శాతం వరకు తగ్గించవచ్చు. గత దశాబ్దంలో 90 శాతానికి పైగా విపత్తులు తీవ్ర వాతావరణ పరిస్థితుల కారణంగానే తలెత్తాయి. 2040 నాటికి ప్రపంచ వ్యాప్తంగా ఇంధన డిమాండ్ 25 శాతానికి, నీటి డిమాండ్ 50 శాతానికి పైగా పెరగనుందని అంచనా. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా అందరికీ నీరు, పారిశుధ్యం కల్పించాలని ఐరాస లక్ష్యంగా పెట్టుకుంది. 2018-2028 దశాబ్దాన్ని 'వాటర్ ఫర్ సస్టెనెబుల్ డెవలప్‌మెంట్'గా ఐరాస జనరల్ అసెంబ్లీ ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పాఠశాలలో సగానికంటే ఎక్కువ స్కూళ్లలో విద్యార్థులకు హ్యాండ్ వాషింగ్ సౌకర్యాలు లేవు. కనీసం చేతులు కడుక్కోవడానికి నీరు, సబ్బు కూడా అందుబాటులో లేని స్కూళ్లు కూడా చాలా ఉన్నాయి. అపరిశుభ్రమైన నీరు తాగి ప్రతి ఏడాది ప్రపంచ వ్యాప్తంగా 2,97,000 మంది అంటే సుమారు రోజుకు 800 మంది పిల్లలు అతిసారం బారిన పడి చనిపోతున్నారు. ఈ కారణాల చేత ప్రతి ఒక్కరూ నీటి ఆవశ్యకతను గుర్తించి వాననీటిని ఒడిసి పట్టడమే కాకుండా,నీటినిజాగ్రత్తగా వాడుకునే విధంగా వ్యవహరించాలి.

## నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధుల కోసం ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే సంజయ్ వినతి పత్రం

హైదరాబాద్ మార్చి 22 (ప్రజా మంటలు)



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి,అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి,జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని, జగిత్యాల పట్టణంలో నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించాలని, ఇదివరకే మంజూరైన నిధుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్.

# బ్రహ్మోత్సవాల బందోబస్తు పై అడిషనల్ ఎస్పీ సమీక్ష

(రామ కిష్టయ్య సంగన భట్ల)
ధర్మపురి మార్చ్ 22 (ప్రజా మంటలు) :




ధర్మపురి క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ నృసింహ, శ్రీ వేంకటేశ్వర స్వామి వారల వార్షిక బ్రహ్మోత్సవాల్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు గురించి జగిత్యాల అడిషనల్ ఎస్పీ వినోద్ కుమార్ శుక్రవారం దేవస్థానం ఈఓ శ్రీనివాస్ తో ఆయన ఛాంబర్ లో సమీక్షించారు. ఆదివారం నుండి జరిగే తెప్పోత్సవ, డోలోత్సవాలు, శుక్ర వారం నిర్వహించే రథోత్సానికి బందోబస్తు వలసిన ఏర్పాటు గురించి చర్చించారు. అంతకు ముందు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంకు జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వినోద్ కుమార్ దర్శనార్థం రాగా, దేవస్థానం సాంప్రదాయం ప్రకారం సాదరంగా స్వాగతం పలికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం గావించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం అందజేసి సన్మానించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామ్ నరసింహ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉదయ్ కుమార్, బుగ్గారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీధర్ రెడ్డి , ముఖ్య అర్చకులు రమణయ్య పాల్గొన్నారు.

# రాబోవు ఎన్నికల్లో మరోసారి బీజేపీ దే అధికారం

## ఈటల కు బర్త్ డే విషెస్ చెప్పిన ముదిరాజ్ నేతలు

సికింద్రాబాద్ మార్చ్ 22 ( ప్రజామంటలు):



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలుస్తుందని, మూడో సారి ప్రధానిగా మోదీ ఎన్నిక కావడం ఖాయమని అఖిల భారత ముదిరాజ్ సంఘం అద్యక్షులు పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా ఆయన్ని కలిసిన వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలిపారు. మల్కాజిగిరిలో ఈటల రాజేందర్ గెలిచి, భవిష్యత్ లో మరిన్ని పదవులు అధిష్టించి, ప్రజాసేవలో తరించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీనివాస్ రాజు, నాయకులు మోర సుదర్శన్, నాగరాజు, నీరజ, మురళీమోహన్ లు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వ్యర్థాలను నిషేదించండి

కోరుట్ల మార్చ్ 22 (ప్రజామంటలు):



సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధానికి దుకాణదారులందరూ సహకరించాలని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బి. తిరుపతి కోరారు. రెస్టారెంట్లు, హెూటల్స్ లలో నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రతను పాటించాలని కోరారు. లేని యెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ప్లాస్టిక్ ఏజెన్సీలు, కిరాణా షాపులు, హెూటల్స్, రెస్టారెంట్లు, బేకరీలలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న వారికి జరిమానాలు విధించడంతో పాటు పరిశుభ్రతను తనిఖీ చేశారు. బట్ట సంచుల వాడకంపై దుకాణదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, రమేష్, రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు చేసిన సేవలే నేతలకు గుర్తింపునిస్తాయి..

సికింద్రాబాద్ మార్చ్ 22 (ప్రజామంటలు):



నాయకులు ప్రజలకు చేసిన సేవలే వారికి గుర్తింపును ఇస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ నాయకులు, బూత్ నెంబర్ 52 ఇంచార్జి సురేందర్ కుమార్ జన్మదిన వేడుకలు నామాల గుండు ఉప్పర్ బస్తీ జీహెచ్ఎమ్సీ కమిటీ హాల్ లో జరిగాయి. ఈసందర్భంగా పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. ఈసందర్భంగా సురేందర్ కుమార్ మాట్లాడుతూ..వచ్చే ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో బీజేపీ గెలుపుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# డ్రగ్స్ సరఫరా గోడౌన్‌పై దాడులు

## 9కోట్ల విలువైన నిషేధిత మెపీడ్రిన్ డ్రగ్స్ స్వాధీనం


## సిగరెట్లలో పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తింపు

హైదరాబాద్,మార్చి22(ఆర్ఎన్ఎ):
ఇటీవల కాలంలో నిషేధిత డ్రగ్స్ సరఫరాపై డ్రంగ్ కంట్రోల్ అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. నగరంలో పలు చోట్ల తనిఖీలు చేసిన అధికారులు నకిలీ మందులు తయారు చేస్తూ విక్రయిస్తున్న గోడౌన్‌లపై దాడులు నిర్వహించి మందులను సీజ్ చేస్తున్నారు. తాజాగా నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్న కంపెనీపై డ్రంగ్ కంట్రోల్ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్ శివారులో ఈ ఘటన చోటు చేసుకుంది. దాదాపు 9 కోట్ల రూపాయల విలువు చేసే డ్రగ్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం పరుచుకున్నారు. బొల్లారంలోని ఫ్యాక్టరీలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా ఇంటర్ పోల్ సమాచారం అందింది. వెంటనే ఇంటర్ పోల్ సహాయంతో పీఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డ్రగ్ కంట్రోల్ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో కంపెనీలో నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లుగా అధికారులు గుర్తించారు. దాదాపు 90 కిలోల మెపీడ్రిన్ డ్రగ్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గత పది సంవత్సరాల నుంచి డ్రగ్స్ తయారు చేసి విదేశాలకి తరలిస్తున్న కస్తూరి రెడ్డి నల్లపొడిని అరెస్ట్ చేశారు. సిగరెట్ ప్యాకెట్లలో డ్రగ్స్‌ను పెట్టి విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. కొంత వరకు హైదరాబాదులో కూడా డ్రగ్స్ సప్లై చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డ్రగ్స్ పట్టుబడటంపై డ్రగ్ కంట్రోల్ అధికారి కమలహాసన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంటర్ పోల్ సహాయంతో డ్రగ్స్ రాకెట్టు గుట్టురట్టు చేశామని తెలిపారు. పీఎస్ఎన్ కంపెనీ పలు దేశాలకు డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నట్లుగా సమాచారం ఉందని కమలహాసన్ రెడ్డి వెల్లడించారు. సిగరెట్ ప్యాకెట్లలో డ్రగ్స్‌ను పెట్టి పదేళ్ల నుండి విదేశాలకు, బయటకు సప్లయి చేస్తున్నట్లు గుర్తించారు. నిందితుడిని డ్రగ్స్ కంట్రోల్ అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. హైదరాబాద్ నగర శివారు ఐడిఎ బల్లారంలో డ్రగ్స్ తయారుచేస్తున్నట్లు సమాచారం అందడంతో శుక్రవారం ఉదయం పిఎస్ఎన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అక్కడ నిషేధిత డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించి 90 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పదేళ్ల నుంచి డ్రగ్స్‌ను తయారుచేసి విదేశాలకు తరలిస్తున్న కస్తూరిరెడ్డిని అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని అధికారులు తెలిపారు.




# పోస్ట్ కార్డుపై 2024 క్యాలెండర్




శ్రీకాకుళం జిల్లా,కంచిలి మండలం,బూరగాం గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు, గణిత అవధాని, మద్దు తిరుపతి రావు మాస్టర్ నిరంతరం గణితంలో సృజనాత్మకత మైన, వినూత్న ప్రక్రియలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా 2024వ సంవత్సరపు క్యాలెండర్ ను అందరికీ సులభంగా అర్థమయ్యే రీతిలో రెండు విధాలుగా తయారుచేసి అందరి మన్ననలు అందుకుంటున్నారు.

# బండి సంజయ్ ఆస్తులపై శ్వేత పత్రం విడుదల చేయాలి

## పిసిసి కార్యదర్శి , వైద్యుల అంజన్ కుమార్




కరీంనగర్ మార్చ్ 22 (ప్రజామంటలు):
కరీంనగర్ ఎంపీగా పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధిపై, ఇప్పుడు బండి సంజయ్ చేసిన అభివృద్ధిపై టవర్ సర్కిల్ వద్ద బహిరంగ చర్చకు సిద్ధమా? గంగులను గెలిపించాలనే గట్టి పోటీ ఇవ్వకుండా నియోజకవర్గాన్ని వదిలి ప్రజాహిత యాత్ర చేపట్టిన బండి సంజయ్. కార్పొరేటర్ స్థాయి నుండి ఎంపీగా ఎదిగిన బండి సంజయ్ కు వేల కోట్లు ఎలా వచ్చాయో శ్వేతపత్రం విడుదల చేయాలి అని పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ డిమాండ్ చేశారు. నేడు నగరంలోని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో అంజన్ కుమార్ మాట్లాడుతూ రేపు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ మరోసారి గెలుపొందనున్నారని బిజెపి శ్రేణులు భ్రమ పడుతున్నారని, ఐదు సంవత్సరాలలో మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం తప్ప కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని బండి సంజయ్ కి ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా లేరనే విషయాన్ని బిజెపి శ్రేణులు గుర్తించాలి.గుట్కా, మట్కా లాంటి చిల్లర వ్యాపారాలు చేసుకునే బిజెపి నేతలకు పొన్నం ప్రభాకర్ ని విమర్శించే స్థాయి లేదు. బండి పాదయాత్ర చేపట్టిన నియోజకవర్గాల్లో ఒక్క సీటు గెలవక పోవడమే ఇందుకు నిదర్శనం. స్మార్ట్ సిటీ పనుల వ్యవహారంలో అవినీతి జరిగిందని కాంగ్రెస్ నాయకునిగా నేను ఢిల్లీలో ఫిర్యాదు చేసినప్పటికీ దీనిపై బండి సంజయ్ ఎందుకు స్పందించలేదు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలపై ఆ పథకాలను వినియోగించుకుంటున్న ప్రజలను, మీ పార్టీ కార్యకర్తలను అడిగి తెలుసుకోవాలి తప్ప అనవసరంగా కాంగ్రెస్ పార్టీ పై బురదజల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రోళ్ళ సతీష్, మాజీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ అమీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.


# అవినీతి వ్యతిరేకతతో అందలం ఎక్కిన కేజ్రీ !



జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్‌కు జరిగిన అవమానమే ఇప్పుడు ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు జరిగింది. జార్ఖండ్‌లో హేమంత్ సోరెన్ కూడా ఓ కేసులో ఇడి అరెస్ట్ చేయడంతో సిఎం పదవి కోల్పోయారు. ఆయన ముందే మేల్కొని..ఎన్‌డిఎలో చేరివుంటే ముప్పు తప్పేది. అసోం సిఎం హిమంత బిశ్వ శర్మను అడిగివుంటే సలహా ఇచ్చివుండేవారేమో... అలాకాకుండా ఎవరికి వారు మోడీని ఢీకొంటామంటే..ఏదో ఒక అవినీతి కేసులో అరెస్ట్ కాక తప్పదని హేమంత్ సోరెన్, కేజ్రీవాల్‌ల విషయంలో స్పష్టమయ్యింది. కేజ్రీవాల్‌కు కూడా

లిక్కర్ కేసు మెడకు చుట్టుకుంది. అన్నా హజారే స్ఫూర్తితో అవినీతి రహిత పాలన అంటూ ఓ అలలా దూసుకు వచ్చిన కేజ్రీవాల్ అవినీతి చట్రలో ఇరుక్కుపోవడం దారుణం కాక మరోటి కాదు. అవినీతికి వ్యతిరేకంగా.. సుపరిపాలన అందిచడమే లక్ష్యంగా.. అన్నాహజారే ఉద్యమంలోంచి పుట్టిన పార్టీగా దేశ ప్రజల దృష్టిలో ఆకట్టుకుంది. చీపురు గుర్తు ఊడ్చేస్తుందని భావించారు. సామాన్యుడి పార్టీగా అవతరించి దేశ రాజకీయాల్లో సంచలనాలు సృష్టించింది ఆమ్ ఆద్మీ పార్టీ. ఢిల్లీలో మూడుసార్లు అధికారంలోకి వచ్చి పట్టు సాధించిన తర్వాత పంజాబ్‌లో అనూహ్య విజయం సాధించి అధికారాన్ని దక్కించుకుంది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో 12.92 శాతం ఓట్లు, ఐదు ఎమ్మెల్యేలను గెలిచి బీజేపీకి సవాల్ విసిరే స్థాయికి చేరింది. గోవాలో గణనీయ ఫలితాలను అందుకున్నది. జాతీయ పార్టీగా గుర్తింపు సాధించి బీజేపీ, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ రాజకీయశక్తిగా ఎదిగే ప్రయత్నాల్లో ఉంది. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీకి ఆమ్ ఆద్మీ పార్టీ కొరకరాని కొయ్యగా మారిపోయింది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని ఢిల్లీలో చిత్తుగా ఓడించింది. ఈ నేపథ్యంలో ఆమ్‌ఆద్మీ పార్టీని బీజేపీ పెద్దలు లక్ష్యంగా చేసుకున్నారనే వాదన బలంగా వినిపిస్తున్నది. ఆప్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగానే కేంద్రంలోని పెద్దలు పావులు కదుపుతున్నారని, ఈ దిశగానే దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తున్నారనే ఆరోపణ ఉంది. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే ఆప్ ఏర్పడ్డ తరవాత ఢిల్లీలో,పంజాబ్‌లో చరిత్ర సృష్టించారు. అతి తక్కువ సమయంలో దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. దేశం మొత్తం పార్టీని విస్తరించేందుకు ఆప్ అధినేత కేజ్రీవాల్ అడుగులు వేస్తూ వచ్చారు. ప్రాంతీయ పార్టీగా ప్రారంభమై.. తక్కువ కాలంలో జాతీయపార్టీగా ఎదిగింది. పంజాబ్‌లోనూ అధికారం చేపట్టింది. అవినీతి వ్యతిరేక ఉద్యమంతో ఎంత వేగంగా ప్రజలను ఆకట్టుకుందో.. అంతే వేగంగా అవినీతి ఆరోపణల్లో ఆ పార్టీ కూరుకుపోయింది. అథఃపాతాళానికి పోయిందనే చెప్పాలి. నిక్కచ్చిగా ఉండివుంటే కేజ్రీవాల్ ప్రత్యామ్నాయ నేతగా ఎదిగి ఉండేవారు. ఎన్‌డిఎలో చేరినా మంచి అవకాశాలు ఉండేవి. కానీ మొండితనం, ఎవరు చెప్పినా వినని తత్వం, కాంగ్రెస్ పంచన చేరడం వంటివి కూడా ఆయనకు ఓ రకంగా మైనస్‌గా మారాయనే చెప్పాలి. ఇకపోతే లిక్కర్ కేసుతో పాటు, పలు కేసుల్లో ప్రస్తుతం ఆప్ సీనియర్ నేతలంతా జైల్లో ఉన్నారు. పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ పరిస్థితి కూడా అక్కడికే దారతీసింది. లిక్కర్ కేసులో ఇప్పటి వరకు ఇడి సమన్లను ఖాతరు చేయకుండా వచ్చారు. అనూహ్యంగా హైకోర్టు అరెస్టును అడ్డుకోలేమంటూ ఉత్తర్వులు ఇవ్వడంతో గురువారం రాత్రి కేజ్రీవాల్‌ను ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ అరెస్ట్ చేసింది. న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టిన తరవాత రిమాండ్ విధిస్తే జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి తప్పకపోచ్చు. ఈడీ అరెస్ట్ నుంచి ఉపశమనం పొందేందుకు కేజ్రీవాల్ చివరి వరకు ప్రయత్నించారు. 9 సార్లు దర్యాప్తు సంస్థ సమన్లు జారీ చేసినా విచారణకు హాజరుకాలేదు. రాజకీయ కుట్రలో ఈడీ పావుగా మారిందని ఆప్ ఆరోపిస్తూ వస్తోంది. చివరికి అరెస్ట్ నుంచి రక్షణ కల్పించలేమని ఢిల్లీ హైకోర్టు తీర్పునిచ్చిన గంటల వ్యవధిలో ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు.

పలు కేసుల్లో ఆప్ కీలక నేతలు ఇప్పటికే అరెస్ట్ అయి ఏళ్ల తరబడి జైల్లోనే ఉన్నారు. ప్రస్తుతం ఆమ్ ఆద్మీ పార్టీలో అతిషి, రాఘవ్ చద్దా, గోపాల్ రాయ్, సౌరభ్ భరద్వాజ్‌తో సహా మరికొందరు నేతలు మాత్రమే గుర్తింపు గల ముఖాలుగా కనిపిస్తున్నాయి. అయితే ఢిల్లీలో మినహా దేశ వ్యాప్తంగా ప్రభావం చూపే నాయకులు అయితే పెద్దగా లేరనే చెప్పుకోవాలి. ఆప్ ఏర్పాటుకు అన్నా హజారే ఉద్యమంలోనే పునాది పడింది. అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, కుమార్ విశ్వాస్ వంటివాళ్లు పార్టీ ఏర్పాటులో కీలక భూమిక పోషించారు. మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్, సంజయ్ సింగ్, సోమనాథ్ భారతి, అతిషి, రాఘవ్ చద్దా, సౌరభ్ భరద్వాజ్ వంటి నేతలు అరవింద్ కేజ్రీవాల్‌కు అండగా నిలిచారు. కుమార్ విశ్వాస్ లాంటి వారు వెనక్కి వెళ్లారు. దేశ ప్రజలు వీరిపై విశ్వాసం ఉంచారు. దీంతో ఆ పార్టీకి దేశ, విదేశాల నుంచి భారీగా నిధులు వచ్చాయి. ఫలితంగా ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్ వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చారు. అయితే పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ వ్యవహార శైలి, ఆయన విధానాలపట్ల అసంతృప్తితో కొందరు నేతలు పార్టీని వీడారు. ప్రశాంత్ భూషణ్, కుమార్ విశ్వాస్, జర్నలిస్ట్ అశుతోష్ వంటివారు పార్టీని వీడారు. ఆ తర్వాత ఆప్ అన్ని రాజకీయ పార్టీల వంటిదేననే అభిప్రాయం ప్రజల్లో బలంగా నాటుకుంది. అవినీతికి వ్యతిరేకంగా అడుగుల వేసినా చివరకు అన్నా హజారే కూడా ఆ పార్టీని ఈసడించుకున్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ వెలుగులోకి రావడంతో ఆ పార్టీకి అది మాయని మచ్చగా మారింది. ఇప్పుడు అన్నా హజారే అండ కూడా ఆపార్టీకి కానీ, కేజ్రీవాల్‌కు కాని లేదు. అవినీతి వ్యతిరేక ఉద్యమంతో బలంగా ఎదిగిన ఆప్.. అవే అవినీతి ఆరోపణల్లో కూరుకుపోవడం దారుణం కాక మరోటి కాదు. అవినీతి ఆరోపణలతో మొదట సోమనాథ్ భారతిని, ఆ తర్వాత సత్యేందర్ జైన్ జైలుకు వెళ్లారు. ఆ తర్వాత ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరవింద్ కేజ్రీవాల్ కుడిభుజంగా ఉన్న మనీష్ సిసోడియా తీహార్ జైలులో ఉన్నారు. ప్రస్తుతం అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. ఈ క్రమంలో ఓ రకంగా చెప్పాలంటే బిజెపి వ్యూహం ప్రకారం పావులు కదిపిందనే చెప్పాలి.



## తెలుగు వెన్నెల

మాటల్లో ముత్యాలు ఒలికే భాష
పాటల్లో రత్నాలు జలుగే భాష
రాతల్లో రాయంచ హొయల భాష
చేతల్లో చేమంతి సోయగాల భాష

పూల తోటలా కనువిందైన భాష
తేనె తేటలా పసందైన భాష
కోయిల పాటలా వినువిందైన భాష
నెమలి ఆటలా రసరమ్యమైన భాష

వెన్నెల రేయిలా హాయైన భాష
వన్నెల విల్లులా అందమైన భాష
సందె వెలుగులా సొగసైన భాష
అందెల సవ్వడిలా శ్రావ్యమైన భాష

అమ్మ జోలలో పరవశించిన భాష
అమ్మమ్మ లాలలో ఓలలాడిన భాష
జాబిలమ్మలో జాజిమల్లెల భాష
గులాబిరెమ్మలో గుబాళి%శీ%చిన భాష

ముద్దబంతిలా ముద్దులొలికె తెలుగు
పొద్దు పొడుపులా పరిమళించె తెలుగు
అదే అదేరా మన ఊపిరైన తెలుగు
అదే అదేరా మన ఉనికియైన తెలుగు

వీడకోయి ఎపుడూ వెన్నెలాంటి తెలుగు
వాడవోయి ఎపుడూ వెన్నెల్లాంటి తెలుగు
మరువకోయి ఎపుడూ అమ్మభాష తెలుగు
మరువబోకు ఎపుడూ అమ్మమ్మశ్వాస తెలుగు

గుండాల నరేంద్రబాబు
తిరుపతి, 9493235992

## కేజ్రీవాల్ అరెస్ట్‌తో ఆప్‌ను నడిపేదెవరు?

### పార్టీలో ప్రధాన చర్చగా ఢిల్లీ పీఠం

న్యూఢిల్లీ, మార్చి 22 (ప్రజామంటలు): ఆప్‌ను నడిపించేదెవరు అన్న ప్రశ్న ఇప్పుడు ఉదయిస్తోంది. కేజ్రీవాల్ అరెస్ట్‌తో ఆ పార్టీని ముందుకు తీసుకుని వెళ్లేదెవరని చర్చ సాగుతోంది. అలాగే ఢిల్లీ సిఎంగా ఎవరుంటారన్నది కూడా ఆ పార్టీలో ప్రధాన సమస్యగా మారనుంది. మనీష్ సిసోడియా జైలుకు వెళ్లిన తర్వాత ఢిల్లీ ప్రభుత్వంలో అతిషి కీలక నేతగా మారారు. ఓ విధంగా చెప్పాలంటే పార్టీలో ఆమె నెంబర్ టూ అయ్యారు. రాఘవ్ చద్దా గోపాల్ రాయ్, సౌరభ్ భరద్వాజ్ వంటి నేతలు ప్రస్తుతం ఆప్‌లో ముఖ్య నేతలుగా ఉన్నారు. గోపాల్ రాయ్ కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మకస్తునిగా ఉన్నారు. కేజ్రీవాల్ ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో జైలుకు వెళితే ఆప్ పరిస్థితి ఎలా ఉండబోతుందనే చర్చ ప్రస్తుతం జరుగుతోంది. కేజ్రీవాల్ అరెస్ట్‌పై న్యాయ పోరాటానికి ఆ పార్టీ సిద్ధమైంది. కోర్టు ఈ కేసులో ఎలాంటి తీర్పునిస్తుందనే తెలియాల్సి ఉంది. ముందుగా సత్యేందర్ జైన్‌ను, ఆ తర్వాత మనీష్ సిసోడియాను, ఇప్పుడు కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. సరిగ్గా లోక్‌సభ ఎన్నికల వేళ కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం ద్వారా ఆ పార్టీ శ్రేణులు డీలా పడేలా చేయాలనే బీజేపీ వ్యూహం ఉందనే అనే అనుమానాలు ఉన్నాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి ఎన్నికల్లో ఇండియా కూటమిలో ప్రధాన భాగస్వామిగా ఉంది. ఢిల్లీ, పంజాబ్, గుజరాత్, గోవా, హర్యానా, అస్సాంలోనూ పోటీ చేయాలని ఆప్ నిర్ణయించింది. కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తారనే ప్రచారం దాదాపుగా ఏడాదిగా ఉండగా.. సరిగ్గా లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్నికలకు సన్నద్ధం అవుతున్న వేళ అరెస్టు చేయడం వెనుక బీజేపీ రాజకీయ కుట్ర ఉన్నదని ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు. పార్టీని నడిపించేది ఎవరు అమ్ ఆద్మీ పార్టీకి కేజ్రీవాలే కన్వీనర్. ఆయనే స్టార్ క్యాంపెయినర్. ఆయన అరెస్టు పార్టీకి పెద్ద దెబ్బ. కేజ్రీవాల్ అరెస్టుతో ఆయన స్థానంలో ఆయన భార్య సునీత పార్టీ పగ్గాలు అందుకుంటారనే ప్రచారం ఉంది. పంజాబ్ సీఎం భగవంత్ మాన్, ఢిల్లీ మంత్రి ఆతిశీ పేర్లు కూడా వినిపిస్తున్నాయి.

### సత్యం, ధర్మం నిత్యం మనకు అండ


తిరుమల,మార్చి 22 (ప్రజామంటలు): సత్యం,ధర్మాలను మనం ఆచరిస్తే అవి మనలను కాపాడుతాయి. అందుకే ఈ రెంటినీ విడవకుండా జీవనం సాగించాలి. మహాభారతంలోని ఉద్యోగ పర్వంలోసత్యం, ధర్మం తెలిసి కూడా ఆచరణలో పెట్టలేని కౌరవులకు మళ్లి ఒకసారి గుర్తు చేయడానికే కూర్చబడినట్టు పండితులు చెబుతారు. కృష్ణపరమాత్మ కౌరవ పాండవుల మధ్య సంధి చేయ కౌరవ సభకు వచ్చి యుద్ధం నివారింపబడాలని చెబుతూ పాండవులు అయిదుగురికి ఐదు ఊర్లు ఇచ్చినా సంతృప్తిపడ తారని కౌరవులకు నచ్చజెప్ప ప్రయత్నించాడు. అయినా కౌరవులు పరమాత్ముని వచనాలు పెడచెవిన బెట్టడమేగాక కృష్ణ భగవాణున్ని సామాన్యునిగా భావించి బంధించ ప్రయత్నించారు. అసత్యపరులు అహంకారులు తనను తెలుసుకోలేని అజ్ఞానులని భావించిన భగవానుడు తన విశ్వ రూపాన్ని ప్రదర్శించి తనెవరో తెలియజేసాడు.




## కథల రచయితలకు ఆహ్వానం

గత రెండున్నార సంవత్సరాలుగా "ప్రజా మంటలు" జాతీయ దినపత్రికలో ప్రతిరోజూ ఒక పిల్లల కథను ప్రచురిస్తున్నవిషయం తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్రాలలోని పేరున్న రచయితలతో పాటుగా, కొత్త రచయితలు, విద్యార్థులు కూడా తమ కథలను పంపుతున్నారు. ఒక రచన ప్రచురించడానికి కనీసం 20-30 రోజులు పడుతుందని గ్రహించండి. ప్రచురణ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలకు తావు లేదు. మీ రచనలను సబ్ స్క్రయిబ్ చేసుకొని www.prajamantalu.com లో ప్రతి రోజు చదువుకోండి. మీరు కూడా మీ కథలను హామీ పత్రంతో, ఈమెయిల్ కు పంపండి.
mantalukathalu@gmail.com

## అద్దం మహిమ



కౌశంబీ నగరాన్ని పాలించే కీర్తిసేనుడు అందగాడు . అతడు తన అందాన్ని చూసి తెగ మురిసిపోయేవాడు. అతడు పన్నులను విపరీతంగా పెంచి ప్రజలను బాధపెట్టడమే కాకుండా ప్రజల ఇబ్బందులను ఏనాడూ పట్టించుకోలేదు. మంత్రి ఎంత చెప్పినా రాజు వినలేదు.

ఇలా ఉండగా ఆ రాజ్యానికి ఒక రోజు ఒక సన్యాసి వచ్చాడు. కీర్తిసేనుడికి సన్యాసులు అంటే చాలా గౌరవం. అతడు ఆ వచ్చిన సన్యాసితో తన అందం గురించి గొప్పగా చెప్పాడు. అప్పుడు ఆ సన్యాసి" మహారాజా! మీరు ఏమనుకోనంటే నేను ఒక మాట చెబుతాను. నాకు మీరు కురూపిగానే కనబడుతున్నారు. మీకు లేని అందాన్నీ మీరు పొగడు కొనడం మంచిది కాదు. మీరు నాకే కాదు. ఈ ప్రజలందరికీ కూడా కురూపిగానే కనబడుతున్నారు. కావాలంటే నా వద్ద ఉన్న అద్దంలో మీ ప్రతిబింబాన్ని చూసుకోండి. మీకే తెలుస్తుంది" అని అన్నాడు.

రాజు ఆశ్చర్యపోయి ఆ సన్యాసి ఇచ్చిన అద్దంలో తన ముఖాన్ని చూసుకున్నాడు. ఆ అద్దంలో తాను ఎంతో భయంకరంగా, అందవికారంగా కనిపిస్తున్నాడు. రాజుకు సన్యాసి చెప్పింది నిజమేననిపించి "మునివర్యా ! మరి నేను అందంగా కనబడాలంటే,ప్రజలు నన్ను అందగాడని పొగడాలంటే ఏం చేయాలి?" అని ప్రశ్నించాడు.

వెంటనే ఆ సన్యాసి" మహారాజా! మీరు ప్రజలకు ఉపయోగకరమైన చెరువులను తవ్వించండి. సత్రాలు కట్టించండి. ప్రజలను దుర్మార్గుల నుండి కాపాడండి. వారి పన్నుల భారాన్ని తగ్గించండి. .ఇలా చేస్తే మీరు అందగాడిగా మారడమే కాకుండా ప్రజలందరిచేత కీర్తింపబడతారు "అని అన్నాడు. కీర్తిసేనుడు ఆ మాటలకు సంతోషించి ఆ సన్యాసి వెళ్ళిపోయిన తర్వాత అతడు ఆ సన్యాసి చెప్పినట్లే ప్రజలకు ఉపయోగకరమైన పనులను ఎన్నింటినో చేయసాగాడు. మంత్రి ఎంతో సంతోషించాడు.

రాజు, మంత్రి సలహాచే ఒకరోజు మంత్రితో కలిసి రాజ్యంలో పర్యటించాడు. అప్పుడు ప్రజలు రాజు గొప్పతనం గురించి, అతని అందం గురించి, అతడు వారికి చేసిన ఉపయోగకరమైన పనుల గురించి విపరీతంగా పొగడ సాగారు. కానీ కీర్తిసేనుడికి వారి మాటలు నమ్మబుద్ధి కాలేదు.

మరి కొన్ని రోజులకు ఇదివరకు వచ్చిన సన్యాసియే తిరిగి రాజస్థానం లోకి వచ్చాడు. రాజు సంతోషించి అతనికి స్వాగత సత్కారాలు ఏర్పాటు చేసి "మునివర్యా! మీరు గతంలో నాకు చెప్పినట్లే నేను ఇప్పుడు ప్రజలకు ఉపయోగకరమైన పనులను ఎన్నింటినో చేశాను. చేస్తున్నాను కూడా. వారు నన్ను అందగాడు అని కీర్తించినప్పటికిని నాకు నమ్మబుద్ధి కావడం లేదు" అని అన్నాడు. అప్పుడు సన్యాసి" లేదు మహారాజా! మీరు ఇప్పుడు ఎంతో అందంగా కనబడుతున్నారు. నా మాట నమ్మండి" అని అన్నాడు. అప్పుడు రాజు " మునివర్యా!ఒకసారి మీ వద్ద నున్న ఆ అద్దంలో నన్నుచూసుకోనివ్వండి. నేను చేసిన పనుల వల్ల ఆ కురూపి ఆకారం నుంచి నేను బయటపడ్డానో! లేదో! నాకు తెలుస్తుంది "అని అన్నాడు.

ఆ సన్యాసి సంతోషించి తన సంచిలో ఉన్న అద్దాన్ని తీసి కీర్తిసేనుడికి ఇచ్చాడు. కీర్తిసేనుడు అందులో నవ మన్మథుని వలె కనిపిస్తున్నాడు. రాజు ఎంతో సంతోషించాడు . సన్యాసి నవ్వి" చూశావా కీర్తిసేనా! నేను చెప్పిందే నిజమైంది .నీవు ఇప్పుడు మా అందరికీ చాలా అందంగా కనిపిస్తున్నావు. నేను చెప్పినా నీవు నమ్మవని ఈ అద్దంలో నిన్ను చూసుకోమని చెప్పాను. ఇప్పుడు నీకు తృప్తిగా ఉందా!" అని అడిగాడు.

రాజు సంతోషించి "మునివర్యా! ఇకనుండి నేను మీరన్నట్లే ప్రజలకొరకు చెరువులను తవ్విస్తాను. వారిని మొక్కలను పెంచమంటాను. అన్న సత్రాలు కట్టిస్తాను. వారికి పన్నుల భారాన్ని తగ్గిస్తాను. వారికి ఇబ్బందులు కలుగకుండా పాలించి వారికి ఉపయోగకరమైన పనులనే చేస్తాను "అని అన్నాడు. సన్యాసి సంతోషించి రాజును దీవించి అక్కడి నుండి వెళ్లిపోయాడు .కీర్తిసేనుడు ఆనాటి నుండి ప్రజలను కన్నబిడ్డల వలె పాలించాడు .

ఇంతకూ ఆ సన్యాసి రూపంలో మంత్రి సలహా చేత వచ్చి రాజుకు జ్ఞానోదయం చేసింది సోమన్న అనే తెలివిగల యువకుడని ఎవరికీ తెలియదు. అతడు ముందుగా కురూపిగా కనిపించే ఒక అద్దాన్ని ఉపయోగించాడని, తర్వాత అందంగా కనబడే మరొక అద్దాన్ని ఉపయోగించినట్లుగా కూడా ఎవ్వరికీ తెలియదు. చివరికి అతని ఇంట్లో కూడా ఆ విషయం తెలియకుండా సోమన్న జాగ్రత్త పడ్డాడు. ఆ విషయం రహస్యంగానే ఉండిపోయింది .మొత్తానికి మంత్రి తెలివిగలవాడైన సోమన్న సాయంతో రాజుగారిలో పరివర్తనను ఈ అద్దాల ద్వారా తీసుకొని వచ్చాడు .అప్పటి నుండి రాజు ప్రజలకు ఉపయోగకరమైన పనులను చేస్తేనే అందం వస్తుందని, వారు పొగడుతారని గ్రహించాడు.

సంగనభట్ల చిన్న రామకిష్టయ్య, ధర్మపురి
9908554535

## అవినీతి మరక అంటితే సిఎం అయినా లెక్కలేదు

### గతంలో తమిళనాడు సిఎంగా జయలలితపై అవినీతి కేసు

### జార్ఖండా సిఎం హేమంత్ సోరేన్‌కు అదేగతి

న్యూఢిల్లీ, మార్చి 22 (ప్రజామంటలు): ఢిల్లీ లిక్కర్ కేసులో ఆమ్ ఆద్మి పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేయడంతో ఇప్పుడు అనేక ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. సిఎంగా అధికారంలో ఉండగా ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిని దర్యాప్తు సంస్థలు అరెస్టు చేయవచ్చా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. దీనికి చట్టం ఏం చెబుతోంది..? అందుకు సంబంధించిన విధివిధానలు ఏమిటి అనే విషయాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారయి. అయితే తమిళనాడు సిఎంగ ఆఉన్న సమయంలో జయలలితపై అవినీతి కేసులు నమోదయ్యాయి. ఆమెను అరెస్ట్ చేసే సమయం రావడంతో రాజీనామా చేసి, తన స్థానంలో పన్నీరు సెల్వంను సిఎంగా చేసి సందర్భం ఉంది. ఇకపోతే చట్టం దృష్టిలో ప్రతి భారతీయుడు సాధారణ వ్యక్తే.అన్నది రాజ్యాంగం చెబుతోంది. ఇందుకు ఎటువంటి నిబంధనలు లేనందువల్ల వారిపై క్రిమినల్ నేరం నమోదైతే దేశ ప్రధానమంత్రినైనా అరెస్ట్ చేయవచ్చుని నిపుణులు అంటున్నారు. పాలకుల నుంచి సాధారణ వ్యక్తుల వరకు ఈ నియమం అందరికీ వర్తిస్తుందని చెబుతున్నారు. అయితే రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతిని మాత్రమే పదవిలో ఉన్నప్పుడు అరెస్టు చేయడానికి వీలులేదు. ఆర్టికల్ 361 ప్రకారం భారత రాష్ట్రపతి, రాష్ట్రాల గవర్నర్లు.. వారి అధికార విధులకు సంబంధించి కోర్టులకు జవాబుదారీగా ఉండరు. ఈ నిబంధన కింద రాష్ట్రపతి, గవర్నర్ తన పదవికి సంబంధించిన అధికారాలు, విధులను అమలు చేయడం, వారు చేసిన, చేయాలనుకుంటున్న ఏదైనా చర్యకు ఏ న్యాయస్థానానికి జవాబుదారీగా ఉండనవ సరం లేదు. ఈ ప్రత్యేక మినహాయింపు ఒక్క రాష్ట్రపతి, గవర్నర్‌లకు మాత్రమే ఉంటుంది. అందువల్ల వారు పదవిలో ఉన్నప్పుడు క్రిమినల్ నేరాలలో కూడా అరెస్ట్ చేసే అధికారం ఎవరికీ లేదు. పదవీ విరమణ అనంతరం మాత్రమే వారిపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. వీరి పదవీకాలం ముగిసే వరకు సివిల్, క్రిమినల్ ప్రొసీడింగ్‌ల నుంచి నిరోధించవచ్చు. కానీ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులకు ఈ రక్షణ ఉండదు. చట్టం ముందు అందరూ సమానమనేది ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రికి కూడా వర్తిస్తుంది. అందుకే వివిధ సందర్భాల్లో కొందరు రాజీనామా చేసిన సందర్భాలు ఉన్నాయి. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 నిబంధనల ప్రకారం.. కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేస్తే ఏ వ్యక్తినైనా అరెస్టు చేయవచ్చు. నిందితుడు పరార్ అయ్యే అవకాశం ఉందని, సాక్ష్యాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తాడని, చట్టపరమైన పక్రియ నుంచి తప్పించుకునే విధంగా ప్రవర్తిస్తాడనడానికి తగిన కారణం ఉంటే మాత్రమే వారిని అరెస్టు చేయాలి. ఈ లెక్కన ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిని అరెస్ట్ చేసే అధికారం రాజ్యంగం ప్రకారం ఉంటుంది. అయితే సివిల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 135 ప్రకారం.. పార్లమెంటు సభ్యులు 40 రోజుల ముందు, 40 రోజుల తర్వాత, పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో అరెస్టు చేయడానికి వీలులేదు. మూడు పార్లమెంటు సమావేశాలు ఒక్కొక్కటి 70 రోజులు ఉండటంతో, దాదాపు 300 రోజుల వరకు వీరిని అరెస్ట్ చేసే అధికారం ఉండదు. ఈ రక్షణ కేవలం సివిల్ కేసులకు మాత్రమే వర్తిస్తుంది. ఇతర నేరాల విషయంలో రాజ్యసభ, లోక్‌సభ సభ్యులెవరికీ రక్షణ ఉండదు. దేశ చరిత్రలో అత్యంత వివాదాస్పద రాజకీయనాయకుల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత ఒకరు. విలక్షణమైన వ్యక్తిత్వంతో తమిళనాడు రాష్ట్రానికిపలుమార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే ఆదాయానికి మించిన ఆస్తుల కేసుకు సంబంధించి దేశంలో మొట్టమొదటి సారి అరెస్ట్ అయిన సిట్టింగ్ ముఖ్యమంత్రిగా పేరుగాంచారు. గ్రామాలకు కలర్ టీవీ సెట్ల కొనుగోలులో అవినీతికి పాల్పడినందుకు ఆమెను డిసెంబర్ 7, 1996న అరెస్టు చేయగా.. నెలపాటు జైలులో ఉన్నారు. ఇలా జార్ఖండా సిఎం, ఇప్పుడు కేజ్రీవాల్ అరెస్ట్ అయ్యారు.

## మృతిచెందిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఉపసర్పంచ్

**వేలేరు మార్చ్ 22 (ప్రజామంటలు):**



లేరు మండల కేంద్రంలో శుక్రవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ 9వ వార్డుకు చెందిన ఓదెల లక్ష్మి నారాయణ మరణించగా సద్దాంహుస్సేన్ విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేలేరు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, జిడబ్ల్యూఎంసి 54 వ డివిజన్ కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్, మాజీ ఎంపీపీ దండ భాగ్యలక్ష్మి బుచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అద్యక్షులు ఇట్టబోయిన భరత్ కుమార్, యువ నాయకులు మోతె శివప్రసాద్, కృపాసాగర్, శీకాంత్, అజయ్, శంకర్, రాజేష్, రమేష్, శ్రీకాంత్, సలీంమాలిక్ మండలం సోషల్ మీడియా ఇంచార్జ్ పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం స్మగ్లింగ్ పై ఎన్ఫోర్స్మెంట్ కొరడా
## అంతర్రాష్ట్ర స్మగ్లర్లలో వణుకు



**మహాదేవపూర్ మార్చ్ 22 (ప్రజామంటలు):**
మహారాష్ట్రలోని సిరువంచ తాలూకా కేంద్రంగా తెలంగాణ నుండి రేషన్ బియ్యం స్మగ్లింగ్ నిరాటంకంగా జరుగుతున్న విషయం తెలుసుకున్న హైదరాబాద్ సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఎస్పీ శశిధర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన దాడులలో రెండు లారీలు, రెండు బొలెరో వాహనాలు స్వాధీనపరుచుకున్నారు. నాలుగు వాహనాలతో పాటు సుమారు 700 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టుకుని కాళేశ్వరం పోలీస్ స్టేషన్లో పంచనామ నిర్వహించి వాహనాలను పోలీసులకు అప్పగించారు. నలుగురిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. కొద్ది రోజుల క్రితం మహాదేవపూర్ మండల కేంద్రంలో యువకులు రెండు వాహనాలలో తరలిస్తున్న సబ్సిడీ బియ్యాన్ని పట్టుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు నుండి పెద్ద ఎత్తున సిరువంచ తాలూకా కేంద్రానికి స్మగ్లర్లు బియ్యాన్ని చేరవేస్తున్నారు. చెన్నూరు విలేకరులపై బియ్యం స్మగ్లర్లు దాడులకు పాల్పడిన సంఘటనలు కూడా ఉన్నాయి. స్మగ్లర్లు రవాణా సమయంలో ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తున్నది. గోదావరిపై అన్నారం బ్యారేజ్ వంతెన, ప్రాణహిత నదిపై ఉన్న వంతెన తో పాటు కాళేశ్వరం వద్ద ఉన్న అంతర్జాతీయ వంతెన ద్వారా నిత్యం వేలాది క్వింటాళ్ల బియ్యం మహారాష్ట్రలోని స్మగ్లర్కు చేరుతున్నాయి. తెలంగాణలోని సుమారు 6 జిల్లాల నుండి సబ్సిడీ బియ్యం ఏజెంట్ల ద్వారా పెద్ద ఎత్తున సిరువంచలోని 'బియ్యం వీరప్పన్' కు చేరుతున్నాయి. క్వింటాలుకు రెండు వేల రూపాయలు చెల్లించి కొనుగోలు చేస్తూ ఇతడు మహారాష్ట్రలోని బహిరంగ మార్కెట్లో 4000 రూపాయలకు పైగా విక్రయిస్తూ కోట్ల రూపాయలు అర్జిస్తున్నాడు. సుమారు ఐదు ఆరు జిల్లాలలో వ్యాపించిన బియ్యం స్మగ్లింగ్లో మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులకు మామూలు ముడుతున్నట్లు సమాచారం. మంథనిలోఉండే తన ప్రధాన అనుచరుడి ద్వారా అధికారులకు ఎప్పటికప్పుడు ముడుపులు అందుతుండటంతో రేషన్ బియ్యం స్మగ్లింగ్ దందా దశాబ్ద కాలంగా నిరాటంకంగా కొనసాగుతున్నది. ఇటీవల బియ్యం స్మగ్లింగ్ పై పత్రికలలో అనేక వార్తలు రావడంతో స్పందించిన రాష్ట్ర సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఈ దాడులకు పాల్పడ్డారు. రాత్రనక పగలనకా అనేక వాహనాలలో అన్నారం బ్యారేజ్ మీదుగా చెన్నూరుకు, చెన్నూరు నుండి సునాయాసంగా లారీలకు లారీలు భారీగా బియ్యం తరలి వెళ్తున్నాయి. ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల నుండి మరోవైపు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల నుండి అన్నారం బ్యారేజ్ మీదుగా మరియు కన్నెపల్లి అంతరాష్ట్ర వంతెన మీదుగా మహారాష్ట్రకు చేరుతున్నాయి. ఈవంతలపై ఎలాంటి చెక్ పోస్టు ఏర్పాటు చేయలేదు. చెక్ పోస్ట్ లు ఏర్పాటుచేసిన వీరప్పన్ అవినీతి ముందు నిరర్థకమేనని పలువురు చర్చించుకుంటున్నారు. బియ్యం తరలింపు పై ప్రజలు అధికారులకు సమాచారం ఇచ్చిన స్పందించేవారు లేరని ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సివిల్ సప్లైస్ హెడ్ ఫోన్స్ అధికారులు రంగంలోకి దిగి రేషన్ బియ్యాన్ని పట్టుకోవడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మాఫియాగా విస్తరించిన రేషన్ బియ్యం అక్రమ రవాణాను ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిలువరిస్తారా లేదా వేచి చూడాల్సి ఉంది.

అనేక జిల్లాలోని రైస్ మిల్లుల నుండి రసీదులు, బిల్లుల రూపంలో సహకారం పొందుతున్న 'సిరువంచ వీరప్పన్' నెట్వర్క్ ను ఛేదించడం అంత సులభం కాదని కూడా పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ప్రపంచ నీటి దినోత్సవం

**గొల్లపల్లి మార్చ్ 22 (ప్రజా మంటలు):**



గొల్లపల్లి మండలం లోని గుంజపడుగులో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం కార్యక్రమము నిర్వహించారు ఈ కార్యక్రమంలో తల్లులకు నీటి ప్రాముఖ్యత నీరు మానవ శరీరానికి చాలా అత్యంత కీలకమైనదని నీరు రోజు కు 6 నుంచి 8 లీటర్లు త్రాగవలెనని మంచినీటిని మానవుడు జీవించడానికి పక్షులు జీవించడానికి నీరు చాలా అత్యవసరమైనదని మనం ఇంటిలో చాలా ప్రాముఖ్యతమైనది నీటి వాడకము వేసవికాలంలో చాలా జాగ్రత్తగా త్రాగునీరు కానీ ఇంటిలో వంటకు గాని పరిశుభ్రమైన నీటినే ఉపయోగించవలెనని నీరు వ్యవసాయానికి పెరటి తోటల పెంపకము చాలా ఉపయోగకరమని పరిశుభ్రమైన నీటిని తీసుకోకపోవడం వల్ల డయేరియా వాంటింగ్స్ మొదలైనవి ఆరోగ్యం మీద పడి ఇబ్బందుల గురిచేస్తుందని మంచినీటిని తీసుకోకపోవడం వల్ల అనేక వ్యాధులకు గురి అవుతారని పిల్లలకు వేసవికాలంలో తప్పనిసరిగా ప్రతి గంటకు వాటర్ త్రాగించవలెనితల్లులకు అవగాహన కలిగించనైనది ఈ కార్యక్రమంలో భాగంగా తల్లులకు పెరటి తోటల పెంపకం గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహారము బాలెంతలు తీసుకోవాల్సిన ఆహారము పిల్లలు తీసుకోవలసిన ఆహారము మొదలైన వాటి మీద సమావేశంలో చెప్పారు. గృహ సందర్శనల ద్వారా గర్భిణి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు అవగాహన. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు అక్షరాభ్యాస కార్యక్రమం, పెరటి తోటల పెంపకం ప్రత్యక్షంగా చూపించి మీ ఇంటిలో తప్పనిసరిగా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు మొదలైన మొక్కలు పెంచవలెనని వాటి వలన కలిగే లాభాల గూర్చి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, అంగన్వాడీ టీచర్స్ పద్మ, మమత గర్భవతులు, బాలింతలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

**ఎల్కతుర్తి మార్చ్ 22 (ప్రజామంటలు):**



హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టిన యూత్ కాంగ్రెస్ నాయకులు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్ మాట్లాడుతూ.. బిజెపి మోడీ ప్రభుత్వము కాంగ్రెస్ పార్టీపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆ కక్ష సాధింపులో భాగంగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి బ్యాంక్ అకౌంట్లను కక్షపూరితంగా క్లోజ్ చేయించడం జరిగిందని. త్వరలో జరగబోయేటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో 2024 సంవత్సరంలో భారతదేశానికి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని తన వ్యక్తిగత సర్వేలో తేలినప్పటికీ ఆ సర్వే రిపోర్ట్ లను మనసులో పెట్టుకొని తను ఎక్కడ ఓడిపోతానని భయంతో ఏదో విధంగా కాంగ్రెస్ పార్టీని ఇబ్బందుల పాలు చేసి పార్లమెంట్ ఎన్నికల్లో గెలుద్దాం అనుకున్న నరేంద్ర మోడీ వారి ప్రభుత్వంను కూల్చివేసే రోజులు దగ్గరలో ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబాల శ్రీకాంత్ ఎర్రోళ్ల చైతన్య కుమార్ యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మండ సుమన్ గౌడ్ అంబాల జగన్, సిద్దు, గౌడిశాల ప్రదీప్, ప్రణవ్, బొంకూరి క్రాంతి కుమార్, ఈర భీమ్రాజ్, కార్తీక్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ బడి తేలేదు గుడి తేలేదు

**- ప్రజలు ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా**
**- మాజీ పార్లమెంటు సభ్యులు వినోద్ కుమార్**



**ఎల్కతుర్తి మార్చి 22 (ప్రజామంటలు):**
ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్ మాట్లాడుతూ బండి సంజయ్ ఒక్క గుడి తేలేదు ఒక్క నవోదయ బడి సాధించలేదు కేంద్రంలో ఉన్న బిజెపి అధికారంలో ఉన్నప్పటికీ ఈ ఐదు సంవత్సరాలలో బండి సంజయ్ ఎన్ని నిధులు తెచ్చారో తెలుపాలని కోరారు కరీంనగర్లో ట్రైబల్ ఐటీ కోసం 50 ఎకరాల స్థలం కేటాయించిన కూడా కర్ణాటక ఇతర రాష్ట్రాలకు తరలించారు ప్రజలు ఆశీర్వదిస్తే పార్లమెంటుకు పంపిస్తే అభివృద్ధి చేస్తానని తెలిపారు ఇప్పుడు ఏం అభివృద్ధి చేశాడని ప్రజల వద్దకెళ్లి ఓట్లు అడుగుతున్నారని దుయ్యబట్టారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయ రహదారుల కోసం గళమెత్తానని, హైదరాబాద్ నుంచి రామగుండం వరకు ఉన్న జాతీయ రహదారిని ఎక్స్ ప్రెస్ వే గా మార్చాలని మాట్లాడటం జరిగిందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోసం ప్రజల సమస్యలపై ప్రశ్నించే తనను పార్లమెంట్ కి పంపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఒడితేల సతీష్ కుమార్ టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు,జడ్పీ చైర్మన్ సుధీర్ బాబు, ఎంపీపీ మేకల స్వప్న సుదర్శన్, బీఆర్ఎస్ ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షుడు పిట్టల మహేందర్, వైస్ ఎంపీపీ నగేష్, పార్టీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## అపరిశుభ్రమైన బాటిళ్ల ద్వారా నీటిని సరఫరా!?

**ప్రమాణాలు పాటించని వాటర్ ప్లాంట్ లను సీజ్ చేస్తాం**
**కమీషనర్ బట్టు తిరుపతి**



**కోరుట్ల మార్చ్ 22 (ప్రజామంటలు):**
పరిశుభ్రత పాటించని వాటర్ ప్లాంట్ లను సీజ్ చేస్తామని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి హెచ్చరించారు. కోరుట్ల పట్టణంలో పరిశుభ్రత ప్రమాణాలు పాటించకుండా అపరిశుభ్రమైన బాటిళ్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న వాటర్ ప్లాంట్లు నిర్వాహకులకు మున్సిపల్ అధికారులు శుక్రవారం జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ లు తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని సూచించారు. కోరుట్ల పట్టణంలోని వాటర్ ప్లాంట్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించి పరిశుభ్రత ప్రమాణాలు పాటించడంతో పాటు వాటర్ ప్లాంట్ నడపడానికి కావలసిన లైసెన్సులు కలిగి ఉండాలని కోరినప్పటికీ కొందరు నిబంధనలు అతిక్రమిస్తున్నారని, ప్రజారోగ్యానికి భంగం కలిగే విధంగా పరిశుభ్రత ప్రమాణాలు పాటించకపోతే భారీ జరిమానాలు విధించడంతో పాటు వాటర్ ప్లాంట్లను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఆకు అంజయ్య, రమేష్, రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాకు అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర వస్తువులు రానీయకుండా

**పకడ్బందీగా చెక్ పోస్టు ల నిర్వహణ దొంగలమర్రి, రాయపట్నం చెక్ పోస్టులను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు ఎస్పీ వినోద్ కుమార్**

**జగిత్యాల మార్చ్ 22 (ప్రజామంటలు):**



కొడిమ్యాల, ధర్మపురి పోలీస్ స్టేషన్ల పరిధిలోని దొంగలమర్రి, రాయపట్నం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను అదనపు ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.... ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్ పోస్టు లు కీలకపాత్ర వ్యవహరిస్తాయని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా బోర్డర్ చెక్ పోస్టులను పకడ్బందీగా 24%ఇ%7 వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా లోనికి అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా వివిధ శాఖల సమన్వయంతో 24 గంటల పర్యవేక్షణలో చెక్ పోస్టు ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వాహన తనిఖీలు చేసిన వాహన నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సిబ్బందికి సూచించారు.

## మూల్యాంకన భత్యాన్ని చెల్లించాలి:తపస్‌జి

**జగిత్యాల మార్చ్ 22 (ప్రజామంటలు):**




జిల్లాలో 2022- 23 విద్యా సంవత్సరంలోని మూల్యాంకన భత్యాన్ని ఇప్పటివరకు చెల్లించలేదని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జిల్లా శాఖ కోరింది.. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి బి జగన్మోహన్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు.. 2022-23 విద్యా సంవత్సరమునకు సంబంధించిన దాదాపుగా 600 మంది ఉపాధ్యాయులకు 10 వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన భత్యాన్ని ఇప్పటివరకు ఇవ్వకపోవడం బాధాకరం ఇట్టి విషయంలో ఉపాధ్యాయుల పక్షాన తపస్ సంఘం తరఫున ప్రాతినిధ్యం చేస్తున్నామని 2023-24 సంబంధించిన 10వ తరగతి జవాబు పత్రాలను మూల్యాంకనం చేయుటకు కొంత సంకోచిస్తున్నారని ఇట్టి విషయంలో తగు చర్యలు తీసుకొని వెంటనే 2022 -23 కు సంబంధించి రెమ్యూనరేషన్ ను మార్చ్ నెల ఆఖరి లోపు ఇప్పించి 2023-24 కి సంబంధించిన మూల్యంకణానికి ప్రోత్సహించగలని కోరారు.. మూల్యాకన కేంద్రంలో వేసవి తీవ్రతలు దృష్టిలో ఉంచుకొని తగు మౌలిక వసతులను కల్పించవలెను.. అనారోగ్యంతో బాధపడుతున్నవారికి అశక్తులకు, చిన్న పిల్లల తల్లులు మరియు పదవీ విరమణ దగ్గరలో ఉన్న ఉపాధ్యాయులకు మూల్యాంకన బాధ్యతల నుండి మినహాయింపు ఇవ్వాలని అన్నారు. ఇట్టి విషయంలో తగు చర్య తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో తదుపరి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయిల్నేని నరేందర్ రావు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య బోయినిపెల్లి ప్రసాదరావు, రాష్ట్ర నాయకులు గడ్డం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## రైతులకు మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**ఆకాల వర్షాలు, వడగండ్ల వల్ల 2 లక్షల ఎకరాల్లో పంట నష్టం**

**వేలేర్ మార్చ్ 22 (ప్రజామంటలు):**



ఉత్తర తెలంగాణలో పంట నష్ట తీవ్రత ఎక్కువగా ఉన్నది. ముఖ్యమంత్రి , వ్యవసాయ శాఖ మంత్రి పంట నష్ట తీవ్రత పై అంచనా వెయ్యలేదు, కనీసం రైతులను పరామర్శించలేదు. 40 యేండ్ల సుదీర్ఘ అనుభవం ఉన్నా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నాడు. గత ప్రభుత్వం పంట నష్టంపై అంచనా వెయ్యలేదనీ మాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. మా హయంలో ఆకాల వర్షాలకు పంట నష్టం జరిగితే బోనకల్లు వెళ్లి పంట నష్ట అంచనా వేసి... నష్ట పోయిన రైతులకు కొత్త జీవో తెచ్చి 10,000 రూపాయలు ఎకరాకు ఇచ్చాం.ఆనాడు మార్చి 23 నుండి ఏప్రిల్ 23 వరకు పంట నష్టం జరిగితే మేమే స్వయంగా వెళ్లి పంట నష్టం అంచనా వేసి రైతులను ఆదుకున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది. ఆనాడు మేము పంట నష్ట పోయిన రైతులకు డబ్బులు రిలీజ్ చేస్తే కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేసి... రైతుల అకౌంట్స్ లో డబ్బులు వెయ్యకుండా అడ్డుకున్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే ఏంటనే ఆ డబ్బులను రిలీజ్ చేసి రైతుల అకౌంట్స్ లో వెయ్యాలి. రైతు బంధు కింద కేసీఆర్ ప్రభుత్వం 7500 కోట్లు రూపాయలు సిద్ధం చేస్తే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి రైతుల అకౌంట్స్ లో పడకుండా అడ్డుకున్నారు. ఇవ్వాళ ఆ డబ్బులు ఎవరు వాడుకున్నారో తెలుసు. వాళ్ళు రాష్ట్ర మంత్రి వర్గం లోనే ఉన్నారు. 16,500 కోట్ల రూపాయలు అప్పు తెచ్చిన డబ్బులు ఎక్కడకి పోయాయి , ఇంత వరకు రైతు బంధు అందరికీ పడలేదు. మంత్రి కాకున్నా, ఎమ్మెల్యే కాకున్నా తుమ్మల నాగేశ్వరరావునీ కేసీఆర్ గారు హెలికాప్టర్ లో ఎక్కించుకొని బోనకల్లు తీసుకోని వెళ్ళింది నిజమా కాదా! తుమ్మల నాగేశ్వరరావే చెప్పాలి. అపర భగీరథుడనీ కేసీఆర్ ను పొగిడింది నిజం కాదా! 56 లక్షలకు పైగా ఎకరాలకు నీరు ఇచ్చి పంటలు పండించిన ఘనత కేసీఆర్ ది. రైతులను ముంచకుండా , ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 500 బోనస్ ఇచ్చి వడ్లు కొనుగోలు చెయ్యాలి. ఎన్నికల సమయంలో డిసెంబర్ 9 న రుణమాఫి చేస్తామని హామీ ఇచ్చారు... చిత్తశుద్ధి ఉంటే ఏంటనే 2లక్షల రుణమాఫి చెయ్యాలి. కేసీఆర్ హయంలో రైతులు అత్యధికంగా వరి పండించారు. కేసీఆర్ హయాంలో రైతులు మిర్చి అత్యధికంగా పండించారు. పత్తి విషయంలోనూ మూడో స్థానానికి చేరుకున్నాం.ఇవ్వాళ రైతుల ఆత్మహత్యలు మొదలు అయినాయి, దొంగ కరెంట్ ఇచ్చి రైతులను మోసం చేస్తున్నారు. మా హయాంలో ఎండాకాలం లో సాగు నీళ్ళు ఇచ్చాం, సమ్మక్క బ్యారేజ్ దగ్గర నీళ్ళను ఎందుకు ఎత్తడం లేదు. మా హయాంలో మంచినీళ్లు ఎక్కడ ఇబ్బంది లేకుండా ఇచ్చాం, ఇప్పుడు ఉన్న ప్రభుత్వానికి ఏం రోగం వచ్చిందీ, ఎందుకు సాగు నీరు, తాగు నీరు ఇవ్వడం లేదు. ఒక పార్టీలో గెలిచి మరోక పార్టీలోకి వెళ్ళడం శోచనీయం. బిఆర్ఎస్ పార్టీ నుండీ గెలిచి వెళ్తున్న నేతలను ప్రజలే చీ కొడుతరు, చెప్పులతో కొడుతరు. అక్రమాలు చేయడానికే కొందరు అధికార పార్టీలోకి వెళ్తున్నారు. వారి అక్రమాలను బిఆర్ఎస్ పార్టీయే బయట పెడుతుంది.

# పెగడపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**గొల్లపల్లి మార్చ్ 22 (ప్రజామంటలు):**





పెగడపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్. ఈ సందర్భంగా ఎస్పీ పెగడపల్లి పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, స్టేషన్ రైటర్, ఎస్ హెచ్ వో, రెస్ట్ రూమ్ లాక్ అప్ రూమ్,5ఎస్ అమలు తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు.త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు., పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై, రౌడీ షీటర్ల పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలని, వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని,అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. ఆయనతో పాటు సి.ఐ రవి , ఎస్ఐ,జె. రామకృష్ణ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# నిజాయితీ చాటుకున్న కిరాణం షాపు యజమాని

**జగిత్యాల జిల్లా ప్రతినిధి మార్చి 21 (ప్రజామంటలు):**



శ్రీలక్ష్మి నర్సింహా స్వామి వారి కల్యాణ మహత్సవం లో భాగంగా ఇటిక్యాల స్వాతి సదాశివ పేట, సంగారెడ్డి జిల్లా అను వారు కుటుంబ సభ్యులతో శ్రీలక్ష్మి నర్సింహా స్వామి గుడికి వచ్చినవారు, కళ్యానంతరం వాళ్ళు తిరుగు ప్రయాణంలో కార్ లో వెళ్తుండగా హరిత హెూటల్ రోడ్డు లో ఉన్న అక్కనపల్లి అరవింద్ కిరాణం షాపు దగ్గరలో వారి బ్యాగు కింద పడిపోయింది. కిరాణం షాపు యజమాని అక్కనపల్లి అరవింద్ అట్టి బ్యాగు గురించి ధర్మపురి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా వెంటనే పోలీస్ వారు అట్టి బ్యాగును కంట్రోల్ రూమ్ వద్దకు తీసుకు వచ్చి చెక్ చేయగా 3 తులాల బంగారం, 20 తులాల వెండి ఆభరణాలు సుమారు 2 లక్షల విలువ గలవి వున్నవి, వెంటనే బ్యాగులో ఉన్న ఆధార్ కార్డు ఆదరంగా వారికి సమాచారం ఇచ్చి ఆ బంగారు, వెండి ఆభరణాలను వారికి అప్పగించనైనది. నిజాయితీని చాటుకున్న అక్కనపల్లి అరవింద్ ను ధర్మపురి సిఐ, ఏ రామ్ నర్సింహా రెడ్డి, ఎస్ఐ పి. ఉదయ్ కుమార్ అభినందించినారు.

# చెక్ పోస్ట్ వద్ద తనిఖీ లో రూ. 69,000 పట్టుకున్న ఎస్సై అనిల్

**ఇబ్రహీంపట్నం మార్చ్ 22 (ప్రజామంటలు):**




ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బండలింగాపూర్ శివారులో గల గండి హనుమాన్ ఆలయం వద్ద ఉన్నా అంతర్ జిల్లా సరిహద్దు తనిఖీ కేంద్రం వద్ద శుక్రవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ కారులో రూ. 69,000 నగదును సరైన ధ్రువపత్రాలు లేనందువలన సీజ్ చేసి సంబంధిత జిల్లా అధికారులకు అప్పగించడం జరిగిందని ఇబ్రహీంపట్నం ఎస్సై గారు ఏ. అనిల్ తెలిపారు. ఈ తనిఖీ కేంద్రం వద్ద పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ లో మాక్ పోలింగ్

**జగిత్యాల మార్చ్ 22 (ప్రజామంటలు):**



జగిత్యాల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శుక్రవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ ఏజెంట్స్ గా, ప్రొసీడింగ్ అధికారిగా, ప్రజాప్రతినిధులుగా విద్యార్థులు వ్యవహరించారు. పోలింగ్ స్టేషన్లో ఓటింగ్ ప్రక్రియ లాగే అన్ని ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు వరుస క్రమంలో వచ్చి తమ ఓటును వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజాస్వామ్యంలో ఓటు వేసే విధానము, ఓటు విలువ తదితర అంశాలపై అవగాహన ఏర్పడుతుందని అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఓటు హక్కు ఆవశ్యకత తెలియజేసి ఓటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని ప్రధానోపాధ్యాయులు ఏ. రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాసకులు నేరెళ్ల శ్రీనివాస్ చారి, బాబురావు, ఉపాధ్యాయ బృందం, పోషకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి బార్ అధ్యక్ష, కార్యదర్శి పోస్టులకు ఈ నెల 28 న ఎన్నికలు: పలువురు ఏకగ్రీవం

**మెట్టుపల్లి మార్చ్ 22 (ప్రజామంటలు):**



మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శి పోస్టులకు ఈ నెల 28 న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారులు మగ్గిడి వెంకట నర్సయ్య, సోమ భూమేశ్వర్, కోటగిరి వెంకటస్వామి, పసునూరి శ్రీనివాస్ లు తెలిపారు. శుక్రవారం నామినే షన్ల ఉపసంహరణ అనంతరం వారు మాట్లాడుతూ. అధ్యక్షుడు విభాగానికి మొత్తం నాలుగు నామినేషన్లు రాగా, ఇద్దరు విత్ డ్రా చేసుకోగా మిగిలిన ఇద్దరితో పాటు, ప్రధాన కార్యదర్శి పోస్టుకి కూడా పోటీలో ఉన్న ఇద్దరి మధ్య కలిపి ఈ నెల 28 న ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. కాగా ఉపాధ్యక్షుడు గా ఎల్మల రాంబాబు, సంయుక్త కార్యదర్శిగా రాంపల్లి జగన్, కోశాధికారిగా రాజేష్ శెట్టి, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యాదర్శులుగా మగ్గిడి హరిభూషన్ మరియు మగ్గిడి నర్సయ్యలు, లైబ్రరీ కార్యదర్శిగా కోట రాజారెడ్డి, లేడీ రిప్రెజెంటివ్ గా కాజీపేట స్రవంతి, సీనియర్ ఈసీ మెంబెర్లుగా ఒజ్జల శ్రీనివాస్, అలాల సత్యనారాయణ, సురభి అశోక్ లు జూనియర్ ఈసీ మెంబెర్లుగా మన్నె గంగాధర్, వాల్గోట్ మహేష్, కొమిరెడ్డి శేషగిరి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్ష, కార్యదర్శులకు ఏప్రిల్ 1 న చార్జీ అప్పజెపుతామని ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు చెప్పారు.

# మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్

**వేలేరు మార్చి 22 (ప్రజామంటలు):**



వేలేరు మండల కేంద్రంలోని మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సర్పంచ్ విజయపురి మల్లికార్జున్. నిన్న సాయంకాలం 9వ వార్డుకు చెందిన ఓదెల లక్ష్మి నారాయణ మరణించగా వేలేరు మాజీ సర్పంచ్ మల్లికార్జున్ విషయం తెలుసుకొని వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ భౌతికకాయానికి నివాళులు అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వారివెంట గ్రామ శాఖ అధ్యక్షులు బైరి శ్రీనివాస్,యాత్ అధ్యక్షులు పిండి అనుదీప్, సీనియర్ నాయకులు పిండి బిక్షపతి, కోడూరి రవి, సోంపెల్లి చంద్రమౌళి, అత్తెన గట్టయ్య, డబ్బేట శ్రీనివాస్, పోతరబోయిన వెంకటయ్య, ఎండీ. సత్తార్, తదితరులు ఈ పరామర్శలో పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

**భీమదేవరపల్లి మార్చ్ 22 (ప్రజామంటలు):**



ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. హుండీ విప్పగా నోట్లు 8,88,835, నాణెములు 65,270 మొత్తము రూ.లు 9,54,105 ఆదాయము వచ్చినట్లు ఆలయ ఈవో కిషన్ రావు తెలిపారు. అదేవిధంగా 9 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ ఇన్స్పెక్టర్ డి. అనిల్ కుమార్, కొత్తకొండ గ్రామ మాజీ ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ, మాజీ చైర్మన్ పిడిశెట్టి కనకయ్య, సిద్ధమల్ల వెంకటేష్, కొంగొండ సమ్మయ్య, కొక్కరకొండ రాజు, జోడు ముంతల రమేష్, బుర్ర రంజిత్ గౌడ్, శ్రీ సరస్వతి సేవా సమితి కొత్తకొండ సభ్యులు, గోమాత సేవాసమితి హుస్నాబాద్ సభ్యులు, ఆలయ అర్చకులు సిబ్బంది హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

# గోధూరు లో ఓటరు చైతన్య అవగాహన, మాక్ పోల్

**ఇబ్రహీంపట్నం మార్చి 22 (ప్రజామంటలు):**





ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని గోధూరులో గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలనే విషయంపై ఓటరు చైతన్య అవగాహన కార్యక్రమంలో బాగంగా మాక్ పోల్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలబడి, వారు పాఠశాలకు చేయదలుచుకునే అభివృద్ధి పనులను గురించి మాట్లాడారు. ప్రజాస్వామ్యయుతంగా ఓటును ఎలా వినియోగించుకోవాలో, ఓటు యొక్క విలువను కూడా విద్యార్థిని,విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా అవగాహన చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించడంలో విద్యార్థులు రిటర్నింగ్ ఆఫీసర్గా నవీన్, ప్రిసైడింగ్ ఆఫీసర్గా రుహాళిష, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్గా దీక్షిత ,అదర్ పోలింగ్ ఆఫీసర్గా బోడ హర్షిణి ఇలా విద్యార్థులే పాల్గొని ఈ కార్యక్రమాన్ని సజావుగా ముందుకు నడిపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారి మధు మాట్లాడుతూ, మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, కాబట్టి ఓటు చాలా విలువైనదని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని, మంచి సమాజాన్ని నిర్మించుకోవడంలో భాగస్వాములు కావాలని, అంతేకాకుండా ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకున్న విషయాలను ఇంటి వద్ద తల్లిదండ్రులతో చర్చించాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు ఓటు యొక్క ప్రాముఖ్యతను తల్లిదండ్రులకు వివరిస్తూ వారిని చైతన్య పరచాలని ఈ సందర్భంగా తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య నిర్వాహకులుగా సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడు శివ కళ్యాణ్, మిగతా ఉపాధ్యాయ బృందం శ్రీధర్ , కవిత , శారద , సుమతి , సుమలత, తిరుపతి నాయక్, ఉమారాణి పాల్గొనడం జరిగింది.



రంగారెడ్డి జిల్లా తూనికలు కొలతల శాఖ సీఐ ఉమారాణి 10 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ. కేసు నమోదు చేసి ఆమెను, అసిస్టెంట్ మల్లేశంను ఇద్దరినీ అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు.



హనుమకొండలో పరకాల ఎమ్మెల్యే రేవుల ప్రకాష్ రెడ్డి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఆయిల్ సీడ్ & గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మెన్ జంగా రాఘవ రెడ్డి

# జగిత్యాల జిల్లా విద్యాధికారికి పరిశోధన పుస్తకం అందజేత

**జగిత్యాల మార్చ్ 22 (ప్రజామంటలు):**



ధర్మపురి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా పనిచేస్తున్న డా. గొల్లపెల్లి గణేశ్, ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి ఆచార్య సాగి కమలాకర శర్మ మార్గదర్శకత్వంలో పరిశోధన చేసి రచించిన అంతర్జాలంలో తెలుగు భాష సాహిత్యాలు అనే పుస్తకాన్ని జిల్లా విద్యాధికారి డా. బి. జగన్మోహన్ రెడ్డి కి అందజేశారు. డిగ్రీ, పిజి స్థాయిలో తెలుగు విద్యార్థులకు ఉపయోగపడే ఈ పుస్తకాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చినందుకు డా. గణేశ్ ను విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ఆనందరావు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సారంగపూర్ ఎంపీపీ




**జగిత్యాల జిల్లా ప్రతినిధి మార్చి 22 (ప్రజామంటలు):**

సారంగపూర్ మండలం ఎంపీపీ కోల జమున శ్రీనివాస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో సారంగపూర్ మండల నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి స్వాగతిస్తూ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సారంగపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాంచంద్ర రెడ్డి,కొనపూర్ మాజీ సర్పంచ్ ఆకుల జమున రాజిరెడ్డి, పెంబట్ల సర్పంచ్ రాజన్న, ఉప సర్పంచ్ రామడుగు రవి, ఎంపీటీసీ విమల సుధాకర్, లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు రమణ, వివిధ హెూదాలో ఉన్న నాయకులు ఉన్నా రు.

# పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా 'ప్రపంచ జల దినోత్సవం'

**జగిత్యాల మార్చి 22 (ప్రజామంటలు):**



జగిత్యాల రూరల్ మండల్ తక్కలపల్లి I, II అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా వరల్డ్ వాటర్ డే సందర్భంగా సూపర్వైజర్ లావణ్య మాట్లాడుతూ ప్రతి ఇంట్లోనూ వర్షపు నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతల ఏర్పాటు తప్పనిసరిగా చేసుకోవాలని నీటిని పొదుపుగా జాగ్రత్తగా వాడుకోవాలని మంచినీటి వనరులను కలుషితం కాకుండా చూడాలని అపరిశుభ్రమైన నీటితో చేసిన ఆహార పదార్థాలను గాని అపరిశుభ్రమైన నీటిని త్రాగడం ద్వారా దీర్ఘకాలిక రోగాల బారిన పడడమే కాకుండా మరణానికి కూడా దారితీసే అవకాశం ఉన్నందున సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత నీటి వనరులను సురక్షితంగా ఉండేలా చూడటం అని మరియు తల్లులందరికీ పోషకాహారం ,ప్రీస్కూల్ విద్య హ్యాండ్ వాష్ ,న్యూట్రి గార్డెన్ ,పిల్లల యొక్క పెరుగుదల పర్యవేక్షణ వంటి అంశాల పైన పూర్తి అవగాహన కల్పించడం అయినది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జె. లావణ్య మరియు అంగన్వాడీ టీచర్స్ జ్యోత్స్న, నాగమణి ఆయాలు, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి మార్చి 22 (ప్రజామంటలు):**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. జగిత్యాల అర్బన్ గోపాల్ రావు పేట గ్రామ బిఆర్ఎస్ నాయకులు దావ తిరుపతి, వారి ఆధ్వర్యంలో 50 మంది యువత కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆహ్వానించారు.

# పూర్తి వేసవికాలం రాకముందే ఎండిపోతున్న వ్యవసాయ బావులు

**వేలేరు మార్చ్ 22 (ప్రజామంటలు):**



వేలేరు మండల కేంద్రంలోని కొన్ని గ్రామాలలో ఎండిపోతున్న వ్యవసాయ బావులు వరి పంట వేసి నష్టపోతున్న రైతులు కెసిఆర్ పాలనలో ఎన్ని ఎకరాల వరి పంట పెట్టినా వ్యవసాయ బావులలో పుష్కలంగా ఉండేదని కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ బావిలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు మూడు ఎకరాల వరకే రైతుబంధు వేశారని 5 ఎకరాల లోపు ఉన్నవారు ఇంతవరకు రైతుబంధు రాలేదని ముఖ్యమంత్రి రైతులను ఆదుకోవాలని నష్టపోయిన రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర్ దేవాలయం హుండీ లెక్కింపు

జగిత్యాల మార్చి 22 (ప్రజామంటలు):



శ్రీ శ్రీనివాస ఆంజనేయ భవాని శంకర దేవాలయం, మార్కెట్ జగిత్యాల హుండీ లెక్కించారు. రూ : 2,29,140౹00 ఆదాయం సమాకూరినట్లు ఆలయ కార్యనిర్వాహ ణాధికారి పి. వేణుగోపాల్ తెలిపారు. ఈ లెక్కింపులో జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రంగు రవి కిషన్, ఆలయ ఈఓ పి. వేణుగోపాల్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబెర్స్ లవకుమార్, రాజు మరియు ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యస్. వినోద్ కుమార్

జగిత్యాల జిల్లా ప్రతినిధి మార్చి 22 (ప్రజామంటలు):



శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నకు విచ్చేసిన జగిత్యాల జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యస్. వినోద్ కుమార్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ముందుగా దేవస్థానం సాంప్రదాయం ప్రకారం సాదరంగా స్వాగతం పలికి పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనం ఇచ్చిన తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శ్రీ స్వామివారి శేష వస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామ్ నరసింహ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉదయ్ కుమార్, బుగ్గారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీధర్ రెడ్డి, ముఖ్య అర్చకులు రమణయ్య పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు బండి సంజయ్ పుట్టక ముందు నుండే ఉన్నాయి

### అభివృద్ధే నా లక్ష్యం.. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా నిధులు తెస్తా..

### అభివృద్ధి చేసి చూపిస్తా.. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

భీమదేవరపల్లి మార్చి 21 (ప్రజామంటలు):





కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ వెయ్యి కోట్లతో కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దిన ఘనత నాదేనని, ఐదేళ్లలో బండి సంజయ్ ఎంపీగా ఉండి ఎన్ని నిధులు తెచ్చాడని ప్రశ్నించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి కూడా బండి సంజయ్ నయాపైసా నిధులు తేలేదని ఎద్దేవా చేశారు. కరీంనగర్‌కు రైల్వేలైన్ తీసుకొచ్చానని అన్నారు. జాతీయ రహదారుల కోసం పార్లమెంట్ లో గళమెత్తి తీసుకొచ్చానాని అన్నారు.

**ట్రిబుల్ ఐటీ తరలింపు బాధ్యత బిజెపి దే**

కరీంనగర్ లో ట్రిబుల్ ఐటీ కోసం 50 ఎకరాల స్థలం కేటాయించిన కూడా బిజెపి కర్ణాటక ఇతర రాష్ట్రాలకు తరలించారని అన్నారు. అభివృద్ధి చేయడం చేత గాకనే బండి సంజయ్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని అన్నారు. ప్రజలు నన్ను ఆశీర్వదించి పార్లమెంట్ కి పంపిస్తే అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధే నా లక్ష్యంగా, కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తీసుకొస్తానని అన్నారు. అధికార బీజేపీ కేంద్ర ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధికి ఐదు రూపాయలు తీసుకురాలేదని అన్నారు

**1000 కోట్లతో స్మార్ట్ సిటీ:**

నేను 2014 నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకొచ్చానని అన్నారు. హైదరాబాద్ నగరంతో పోటీ పడే విధంగా కరీంనగర్ ను తీర్చిదిద్దడం జరిగిందని అన్నారు. కరీంనగర్ లో ఐటీ టవర్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి బీఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, నేను ఎంపీగా ఉన్న సమయంలో మనోహరబాద్ నుంచి కొత్తపల్లి వరకు రైల్వే లైన్ మంజూరు చేయించడం జరిగిందని, ప్రస్తుతం సిద్ధిపేట వరకు రైలు నడుస్తుందని అన్నారు. 2025 డిసెంబర్ వరకు కొత్తపల్లి వరకు రైలు నడుస్తోందని పేర్కొన్నారు. కరీంనగర్ లో ట్రిబుల్ ఐటీ కోసం 50 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని అన్నారు. 2019లో ఎంపీగా తాను ఓటమి చెందిన తర్వాత ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ పట్టించుకోకపోవడంతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందని పేర్కొన్నారు. ఎల్కతుర్తి నుంచి భూపాలపల్లి, సిరోంచ వరకు జాతీయ రహదారి తెచ్చానని పేర్కొన్నారు.

రాజకీయాల కతీతంగా కృషి:

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపిస్తానని...కేంద్రంలో, రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న కూడా అభివృద్ధికి నిధులు తెచ్చి ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తానని తెలిపారు. కరీంనగర్ ఎంపీగా ఐదేళ్లలో నయాపైసా పని చేయని బండి సంజయ్ ఉపాధిహామీ పథకానికి నిధులు తెచ్చానని మాట్లాడటం విడ్డూరంగా ఉందని... అంగన్ వాడి, ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలు బండి సంజయ్ పుట్టక ముందు నుంచి ఉన్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడం చేతగాకనే బండి సంజయ్ గాలిమాటలు. మాట్లాడుతున్నారని అన్నారు.

**బండి సంజయ్ బడి తేలేదు, గుడి తేలేదు:**

బండి సంజయ్ ఒక్క గుడి తేలేదు..ఒక్క నవోదయ బడి సాధించలేదు...ఇప్పుడు ఏం అభివృద్ధి చేశాడని ప్రజల వద్దకెళ్లి ఓట్లు అడుగుతున్నారని దుయ్యబట్టారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ చుట్టుపక్కల నాలుగు జాతీయ రహదారుల కోసం గళమెత్తానని, హైదరాబాద్ నుంచి రామగుండం వరకు ఉన్న జాతీయ రహదారిని ఎక్స్ ప్రెస్ వే గా మార్చాలని మాట్లాడటం జరిగిందన్నారు.

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి కోసం...ప్రజల సమస్యలపై ప్రశ్నించే తనను పార్లమెంట్ కి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఓడితేల సతీష్ జుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు,జడ్పీ చైర్మన్ సుధీర్ బాబు, ఎంపీపీ అనిత, జడ్పీటీసి రవిందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిల్పూర్ బుగులు వెంకటేశ్వర స్వామి వారి

### కల్యాణమహెూత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కడియం

వేలేరు మార్చ్ 22 (ప్రజామంటలు):



జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోనీ చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈ రోజు నిర్వహించిన స్వామి కల్యాణ మహెూత్సవానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై స్వామి కల్యాణ వేడుకను వీక్షించారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలపై శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ వీధి శ్రీరామ మందిరం హుండీ లెక్కింపు

జగిత్యాల మార్చ్ 22 ( ప్రజామంటలు):



జగిత్యాల జిల్లా శ్రీ రామ్ మందిర్ హుండీ లెక్కించారు. రూ. 28,552 ఆదాయం సమాకూరినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి పి. వేణుగోపాల్ తెలిపారు. ఈ లేకుంపులో జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రంగు రవి కిషన్, ఆలయ ఈఓ పి వేణుగోపాల్,సిరిసిల్ల రాజేందర్ శర్మ, రుద్రంగి రాఘవ్ శర్మ, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ చూపు ఎల్ రమణ వైపు

జగిత్యాల మార్చి 22 (ప్రజా మంటలు):



నిజామాబాద్ లోక్‌సభ నుంచి పద్మశాలికి చాన్స్ ఇవ్వాలని యోచన.. జీవన్‌రెడ్డిని పక్కన పెట్టిన అధిష్టానం. కవితరెడ్డి పోటీకి సిద్దంగా ఉన్న లోకల్ క్యాడర్‌లో అసంతృప్తి అంతా రెడ్లే అవుతున్నారు. నిజామాబాద్ బీసీకి ఇవ్వాలని నిర్ణయం. త్వరలో ఎల్ రమణ కాంగ్రెస్ గూటికి సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను తలదన్నెలా నడుస్తోంది నిజామాబాద్ కాంగ్రెస్ లోక్‌సభ టికెట్ వ్యవహారం. చివరకు బీసీకే ఈ సీటు ఇవ్వాలని డిసైడ్ అయినట్టు తెలిసింది. మొత్తం రెడ్ల సంఖ్య పెరిగిపోవడంతో నిజామాబాద్ బీసీకి ఇవ్వాలనుకుంటున్నారు. ఇప్పటికే బీజేపీ, బీఆరెస్ రెండూ మున్నూరుకాపులకు డిక్లేర్ చేసేశాయి. కాంగ్రెస్ కూడా బీసీ జపమే చేస్తోంది. ఈ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో మున్నూరుకాపుల తరువాత పద్మశాలీ కులస్తుల సంఖ్య అధికంగా ఉంది. దీంతో ఈ సామాజికవర్గానికి ఇవ్వాలని భావిస్తున్నారు. ఈరవత్రి అనిల్‌కు కార్పొరేషన్ చైర్మన్‌తో సరిపెట్టారు. ఇప్పుడు ఎల్ రమణపై నజర్ పెట్టాడు సీఎం రేవంత్. ఎమ్మెల్సీగా ఉన్న ఎల్ రమణకు గాలం వేస్తున్నారు. త్వరలో ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటి వరకు జీవన్‌రెడ్డి పేరును అధిష్టానం సీరియస్‌గా పరిశీలించినా.. ఓడిన నేతలకు టికెట్ ఇవ్వొద్దని ఏఐసీసీ వర్గాలు బలంగా నిర్ణయం తీసుకున్నాయి. దీంతో జీవన్‌రెడ్డికి చాన్స్ మిస్సయినట్టే. ఇక కొత్తగా డాక్టర్ కవితారెడ్డి పేరు ప్రచారంలోకి వచ్చింది. అయితే ఆమె పార్టీలోకి రావడం, పోటీ చేయడం ఈ క్లిష్ట, పోటీ తీవ్రంగా ఉన్న వాతావారణంలో సరైన నిర్ణయం కాదని కింది క్యాడర్ వ్యతిరేకిస్తున్నట్టు తెలిసింది. దీంతో రెడ్ల కార్డు వదిలేసి బీసీ కార్డు పట్టింది అధిష్టానం ఎల్ రమణను బీఆర్ఎస్ నుంచి పోటీ దింపాలనుకున్నారు తొలత. కానీ బాజిరెడ్డికి ఇచ్చారు. ఇప్పుడు అదే ఎల్ రమణ కాంగ్రెస్ క్యాండిడేట్ కానున్నాడు.

## భీమదేవరపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులుగా మండల సురేందర్

భీమదేవరపల్లి మార్చ్ 22 (ప్రజామంటలు):



భీమదేవరపల్లి బిఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షులుగా కొత్తపల్లి ఎంపీటీసీ, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మండల సురేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం సింగపూర్ లోని మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కిట్స్ కాలేజీలో ఏర్పాటుచేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల సురేందర్ ను అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా నియమించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు, జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ కు, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ కు, జడ్పిటిసి వంగ రవీందర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్, హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ ,జెడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీటీసీలు యాటపోలు రాజమణి శ్రీనివాస్, లలిత శ్రీనివాస్, మాజీ ఎంపీపీ సంఘ సంపత్ యాదవ్, కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి,మాజీఎంపిటిసి తాళ్ల జయంత్, రజిని చారి, కొత్తకొండ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోక్కరకొండ రాజు, ముల్కనూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సదానందం గట్ల నర్సింగాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సుకుమార్, తదితరులతోపాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## హడుప్సా కరస్పాండెంట్ కి పితృ వియోగం

వేలేర్ మార్చ్ 22 (ప్రజామంటలు):



మండలంలోని పీచర గ్రామానికి చెందిన లిటిల్ స్టార్ స్కూల్ కరస్పాండెంట్ సత్య భూషణం తండ్రి విటోబా (97) మృతి చెందారు.
హనుమకొండ జిల్లా హడుప్సా జిల్లా కార్యవర్గం నాయకులు తక్కల్లపల్లి బుచ్చిబాబు, కాకతీయ శంకర్, నవీన్ రెడ్డి, సంపత్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సురేష్, ఆదిరెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.




# బాలవికాస ఆధ్వర్యంలో ప్రపంచ నీటిదినోత్సవం

భీమదేవరపల్లి మార్చి 22 (ప్రజామంటలు):
బాల వికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్యర్యంలో మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవంను పురస్కరించుకొని తెలంగాణలోని వరంగల్, హన్మకొండ, కరీంనగర్, జనగాం, సిద్ధిపేట, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి 11 జిల్లాల నుండి 40 ప్రభుత్వ పాఠశాలలు, ఆంధ్రప్రదేశ్లోని 2 జిల్లాల నుండి 5 పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయితీ యాజమాన్యం, గ్రామప్రజలు, సంస్థ తరపున ప్రాంతాలవారీ కోఆర్డినేటర్లు, గ్రూపులీడర్లు, యువజన నాయకులు సుమారు 10,000 మందితో ప్రపంచ నీటి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలంలోని ధర్మారం గ్రామంలో 45 మంది విద్యార్థులు, గ్రామప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బాల వికాస ప్రతినిధి బాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ, బాల వికాస సంస్థకు మాతృసంస్థయైన సోపార సంస్థ తరపున కెనడాదేశంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రతి సంవత్సరం ప్రపంచనీటి దినోత్సనం రోజున, భారతదేశంలోని నీటిసమస్య పరిష్కారానికి సంఘీభావంగా, ర్యాలీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దీనికి మనవంతు బాధ్యతగా, నీటి సంరక్షణే ధ్యేయంగా ర్యాలీని నిర్వహించుకుంటున్నాం" అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కె. సోమిరెడ్డి మాట్లాడుతూ%ొ%. ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకొని, భావి తరాలవారికోసం నీటిని ఆదాచేయడమే వారికి మనం యిచ్చే కానుకగా గుర్తుంచుకోవాలి. మన ఇంటి ఆవరణలో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకొని ప్రతీ నీటి బొట్టును బందించాలి. అంతేగాక వర్షపు నీటిని భూమిలోకి యింకేలా ఏర్పాట్లు చేసుకొని భూగర్భజలాలను పెంచి జలసంరక్షణ గావించాలి. అందుకోసం అందరం చేయి చేయి కలిపి, జలసంరక్షణ గావిద్దాం అని కోరారు. సమావేశానికి హాజరైన వారందరూ కలసి, నీటిని పొదుపుగా వాడుకుంటామనీ, వర్షపునీటిని తమ ప్రాంతాలలోనే ఇంకేవిధంగా చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## జగిత్యాల క్లబ్ మేనేజింగ్ కమిటీ మెంబర్ గా కూసరి అనిల్

జగిత్యాల మార్చి 22 (ప్రజామంటలు):



పట్టణ మున్సిపల్ 1 వవార్డు కౌన్సిలర్ కూసరి అనిల్ జగిత్యాల క్లబ్ మేనేజింగ్ కమిటీ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన శుభ సందర్భంగా మున్సిపల్ వైస్ చెర్మెన్ గోలి శ్రీనివాస్ వారి ఛాంబర్ లో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనిల్ బాబు, కౌన్సిలర్లు బొడ్ల జగదీష్, పంబాల రాము, పిట్ట ధర్మరాజు, కూతురు రాజేష్ బి ఆర్ ఎస్ నాయకులు బద్ధం జగన్మోహన్ రెడ్డి, బాలె శంకర్, లైసెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు. మానుకోట సబ్ రిజిస్టర్ తస్లీమా రూ. 1,78,000 లంచం తీసుకుంటూ ఉండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు. ఓ రిజిస్ట్రేషన్ విషయంలో డబ్బులు డిమాండ్ చేసిన సబ్ రిజిస్టర్.

## ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం చేస్తున్నా చోద్యం చూస్తున్న అధికారులు

భీమదేవరపల్లి మార్చ్ 22 (ప్రజామంటలు): ప్రభుత్వ భూమిని కబ్జాకు ప్రయత్నం చేస్తున్నారని మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం 196 సర్వే నంబర్ లో గల ప్రకృతివనం ప్రక్కన ఉన్న ఎకరం భూమిని స్థానిక నాయకుడు కబ్జాకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇట్టి భూమిలో పల్లె ప్రకృతివనం నిర్మాణం చేశామని దాన్ని ఆనుకునే ఉన్నటువంటి స్థలాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుడు కబ్జాకు గురి చేశారన్నారు. అదే స్థలంలో గతంలో గొల్ల, కురుమ నాయకులు బిరన్న గుడిని కట్టాలని తీర్మానం చేయగా, ఆ భూమి నాదని ఇక్కడ ఎవరు గుడి కట్టకూడదని గొల్ల కుర్మ నాయకులను భయ భ్రాంతులకు గురిచేశాడని అన్నారు. అట్టి ప్రభుత్వ భూమిని కాపాడి గ్రామ అవసరాలకు వినియోగించాలని అధికారులను గ్రామస్తులు కోరారు. అట్టి స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేయకుండా ప్రభుత్వ భూమిని కాపాడాలని రెవెన్యూ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ధోని రచ్చ చూస్తే సెల్యూట్ చేయాల్సిందే..



ఐపీఎల్ 2024 ప్రారంభానికి ముందు, ధోని అకస్మాత్తుగా చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీని విడిచిపెట్టి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ధోనీ చెన్నై సూపర్ కింగ్స్ పగ్గాలను రుతురాజ్ గైక్వాడ్‌కు అప్పగించాడు. ఇప్పుడు అతను IPL 2024లో ఆటగాడిగా కనిపించనున్నాడు. ఈ నిర్ణయం నుంచి ధోనీ హెడ్‌లైన్స్‌లో నిలుస్తున్నాడు. అయితే కెప్టెన్సీ నుంచి తప్పుకున్న తర్వాత ఐదు సెకన్ల నిడివి ఉన్న ఓ వీడియో మరోసారి ధోనిని వార్తల్లో నిలబెట్టింది. అది చూసి అభిమానులు తలా ధోనికి సెల్యూట్ చేస్తున్నారు. చెపాక్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ ప్రాక్టీస్ సెషన్ జరుగుతోంది. జట్టులోని ప్రతి ఆటగాడు ప్రాక్టీస్‌లో నిమగ్నమై ఉన్నాడు. ఈ సమయంలో చెన్నై సహాయక సిబ్బంది ఆటగాళ్లకు డ్రింక్స్ ఏర్పాటు చేశారు. ఈ పనిలో సహాయక సిబ్బందికి ధోనీ కూడా సహకరించాడు. డ్రింక్స్ బాక్స్‌లను తీసుకెళ్ళేందుకు సహాయం చేశాడు. ధోనీకి సంబంధించిన ఈ వీడియోని అభిమానులు ఎంతగానో ఇష్టపడుతున్నారు. ఈ వీడియో ఐదు సెకన్లు. కానీ, ధోని అందరి హృదయాలను గెలుచుకున్నాడు. ధోనీ కెప్టెన్సీ నుంచి తప్పుకున్న తీరు చూస్తుంటే ఇదే అతడికి చివరి ఐపీఎల్ సీజన్ కావచ్చని అనిపిస్తోంది. ధోనీకి 42 ఏళ్లు. అయితే, ఈ సీజన్ మధ్యలో ఈ వెటరన్ ఐపీఎల్‌కు వీడ్కోలు పలికే అవకాశం కూడా ఉంది. ఇటువంటి పరిస్థితిలో, ఈ సీజన్ చెన్నై సూపర్ కింగ్స్ జట్టు, దాని అభిమానులకు చాలా ఉద్వేగభరితమైనది. ఈ ఏడాది కూడా ధోని ఐపీఎల్‌ను గెలవాలని కోరుకుంటున్నారు. ధోని చెన్నైకి కెప్టెన్ కాకపోవచ్చు. కానీ, ఈ జట్టుకు మార్గనిర్దేశం చేస్తాడు. జట్టు కొత్త కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు ధోనీ సహాయం అవసరమైనప్పుడల్లా, ఈ ఆటగాడు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాడు. కొత్త కెప్టెన్‌గా తీసుకున్న నిర్ణయం 2022లో లాగా ఫ్లాప్‌గా మారదని ఇక్కడ చెన్నై గుర్తుంచుకోవాలి. జడేజాకు కెప్టెన్సీ ఇచ్చినట్లుగా, ఆ తర్వాత జట్టు పరిస్థితి విషమంగా మారిందని, దానిని తప్పించడం ముఖ్యం.

## గుజరాత్ టైటాన్స్ జట్టులోకి జారండ్ క్రిస్‌గేల్ ఎంట్రీ


ఐపీఎల్2024 కోసం రంగం సిద్ధమైంది. నేటి నుంచి ఈ భారత రిచ్ లీగ్ మొదలుకానుంది. అయితే, ఇప్పటికే అన్ని జట్లు తమ స్క్వాడ్‌ను సిద్ధం చేసుకున్నాయి. అయితే, కొన్ని జట్లకు ఆటగాళ్ల గాయాలతో ఇబ్బందులు ఎదురయ్యాయి. కొన్ని జట్లు ఇప్పటికే రీప్లేస్‌మెంట్ చేయగా.. మరికొన్ని జట్లు మాత్రం అదే పనిలో నిలిచాయి. అయితే, జార?ండ్‌కు చెందిన పలువురు ప్లేయర్లు ఐపీఎల్‌లో తమదైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యారు. కానీ, ఈ ఏడాది ఐపీఎల్ వేలంలో అదే రాష్ట్రం నుంచి కొనుగోలు చేసిన ఆటగాడు రాబిన్ మింజ్ మాత్రం తన లక్‌ను టెస్ట్ చేసుకోకుండా వెనుదిరగాల్సి వచ్చింది. ఐపీఎల్ 2024 నుంచి అతను ఔట్ కావడమే ఇందుకు కారణం. అతని బహిష్కరణకు కారణం అతని స్పోర్ట్స్ బైక్. అతను రోడ్డుపై ప్రయాణిస్తున్న సమయంలో ప్రమాదానికి గురయ్యాడు. దాని కారణంగా అతను పూర్తిగా ఫిట్‌గా తిరిగి రావడంలో విఫలమయ్యాడు. ఫలితంగా అతని గుజరాత్ ఫ్రాంచైజీ అతనిని తొలగించి, %ఖూా% 2024 కోసం కర్ణాటకకు చెందిన వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ బీఆర్ శరత్‌ను చేర్చుకుంది. జార?ండ్‌లోని బొకారో నుంచి వస్తున్న వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రాబిన్ మింజ్‌ను గుజరాత్ టైటాన్స్ రూ.3.60 కోట్లకు కొనుగోలు చేసింది. కానీ, వేలం జరిగిన కొద్ది రోజులకే %ఖూా%లో మొదటి గిరిజన ఆటగాడిగా మారబోతున్న రాబిన్ మింజ్ తన కవాసకి సూపర్‌బైక్‌ను నడుపుతూ ప్రమాదానికి గురయ్యాడు. అయితే, ఈ ప్రమాదంలో అతనికి పెద్దగా గాయాలు కాలేదు.. ఐపీఎల్ 2024లో అతను పునరాగమనం చేస్తాడని తెలిపారు. కానీ, ఇప్పుడు బయటకు వచ్చిన వార్త రాంచీ ఎయిర్‌పోర్ట్‌లో పనిచేసే రాబిన్ మింజ్, అతని తండ్రిని షాక్‌కి గురి చేసింది. గుజరాత్ టైటాన్స్ రాబిన్ మింజ్ స్థానంలో బీఆర్ శరత్‌ను చేర్చుకుంది. కర్ణాటకకు చెందిన రైట్ హ్యాండ్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ బీఆర్ శరత్‌ను గుజరాత్ ఫ్రాంచైజీ అతని ప్రాథమిక ధర రూ. 20 లక్షలకు కొనుగోలు చేసింది. 27 ఏళ్ల BR శరత్‌కు 20 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు కాకుండా 43 లిస్ట్ %ూ, 28 T20 మ్యాచ్‌ల అనుభవం ఉంది. ఐపీఎల్‌ను టీ20 ఫార్మాట్‌లో ఆడతారు. కాబట్టి, ఈ ఫార్మాట్‌లో క్రికెట్‌లో బీఆర్ శరత్ ప్రదర్శనపై దృష్టి పెట్టడం ముఖ్యం. టీ20 క్రికెట్‌లో బీఆర్ శరత్ 42 సిక్స్‌లు, ఫోర్లతో 328 పరుగులు చేశాడు. అతను మొత్తం 28 %ు%20 మ్యాచ్‌లలో ఈ పరుగులు చేశాడు. ఇందులో 42 సిక్సర్లు-ఫోర్లలో 30 ఫోర్లు, 12 సిక్సర్లు ఉన్నాయి. ఈ కాలంలో బీఆర్ శరత్ స్ట్రైక్ రేట్ 118.84గా ఉంది. మరోవైపు, IPL 2024 నుంచి నిష్క్రమించిన రాబిన్ మింజ్ కూడా వికెట్ కీపర్‌గా ఉన్నాడు. ఎడమచేతితో బ్యాటింగ్ చేసేవాడు. ఆ 21 ఏళ్ల ఆటగాడికి మ్యాచ్‌ల అనుభవం లేదు. కానీ, స్టైల్ చాలా దూకుడుగా ఉంటుంది. అందుకే అతన్ని జార?ండ్‌కు చెందిన క్రిస్ గేల్ అని కూడా పిలుస్తుంటారు.

## అట్టహాసంగా తొలి మ్యాచ్ ప్రారంభోత్సవం

గంటల కొద్దీ నిరీక్షణ ముగిసింది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణం రానే వచ్చింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్17వ సీజన్ ప్రారంభమైంది. సీఎస్‌కే వర్సెస్ ఆర్‌సీబీ తొలి మ్యాచ్ ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. బాలీవుడ్ నటులు అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ తమ అద్భుతమైన డ్యాన్స్‌తో ప్రేక్షకులను అలరించారు. డ్యాన్స్ అనంతరం సోనూ నిగమ్, ఏఆర్ రెహమాన్ తమ గాత్రాల్లో మ్యాజిక్‌ను చాటారు. ఈ స్టార్లను చూసి స్టేడియంలో మ్యాచ్ చూసేందుకు వచ్చిన ప్రేక్షకులు డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ఇప్పుడు కలర్‌ఫుల్ ఐపీఎల్ ప్రోగ్రామ్ వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో ఎక్కువగా వైరల్ అవుతున్నాయి. వాస్తవానికి, బాలీవుడ్ నటులు అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ బడే మియాన్ ఛోటే మియాన్ పాటలో ప్రదర్శనను దొంగిలించారు. అక్షయ్ కుమార్ స్టేజ్‌పై అద్భుతంగా నటించి అభిమానులను ఎంతగానో అలరించాడు. జై-జై శివ శంకర్, హరే కృష్ణ హరే రామ్, చురకే దిల్ మేరా, దేశీ బాయ్, బాలా-బాలా, మస్త్ మలన్ ఝూమ్, హిందుస్తానీ వంటి అనేక పాటలపై అక్షయ్ డ్యాన్స్ చేశాడు. ఇంతలో, టైగర్ ష్రాఫ్ వేదికపై డ్యాన్స్ స్టంట్స్ చేస్తూ కనిపించాడు. వీరిద్దరి వీడియో సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది, ఇందులో అక్షయ్-టైగర్ తమ చేతుల్లో త్రివర్ణ పతాకాన్ని పట్టుకుని మైదానం మొత్తాన్ని చుట్టుముట్టారు. అక్షయ్ బైక్ నడుపుతుండగా, టైగర్ చేతిలో భారత జెండా పట్టుకుని కనిపించాడు. ఈ దేశభక్తి గీతాన్ని చూసి స్టేడియంలో కూర్చున్న వారంతా డ్యాన్స్ చేయడం ప్రారంభించారు. అక్షయ్ కుమార్, టైగర్ ష్రాఫ్ తర్వాత, సోనూ నిగమ్, ఏఆర్ రెహమాన్ తమ గాత్రాల మ్యాజిక్‌ను విస్తరించారు. వీరిద్దరూ వందేమాతరం, మా తుజే సలామ్, మై హూన్ బందా వంటి పాటలతో అందరినీ పిచ్చెక్కించారు. మోహిత్ చౌహాన్ ఏ మసకాలి ఉద్ మత్కాలి పాటకు అభిమానులు డ్యాన్స్ చేశారు. నీతి మోహన్, సోనూ నిగమ్, మోహిత్ చౌహాన్ కలిసి తాల్ సే తాల్ మిలావ్ పాటతో ప్రదర్శనలో అభిమానులను ఆకట్టుకున్నారు.

## మరో మైలురాయికి చేరువలో కోహ్లీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024 మొదటి మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరుగుతుంది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరగనున్న ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి ఆర్సీబీ స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీపైనే ఉంది. ఈ మ్యాచ్‌లో కోహ్లీ భారీ రికార్డు సృష్టించే అవకాశం ఉంది. ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 6 పరుగులు చేసిన వెంటనే టీ20 క్రికెట్‌లో 12 వేల పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా నిలుస్తాడు. ప్రపంచంలో ఆరో బ్యాట్స్‌మెన్‌గానూ, భారత్ నుంచి ఈ ఘనత సాధించిన తొలి బ్యాట్స్‌మెన్‌గానూ కోహ్లీ నిలవనున్నాడు. విదేశీ బ్యాట్స్‌మెన్లలో క్రిస్ గేల్, షోయబ్ మాలిక్, కీరన్ పొలార్డ్, అలెక్స్ హేల్స్, డేవిడ్ వార్నర్ కూడా ఈ ఘనత సాధించారు. కోహ్లీ ఇప్పటివరకు 376 టీ20 మ్యాచ్‌లు ఆడి 11994 పరుగులు చేశాడు. టీ20 ఇంటర్నేషనల్ (భారత్), ఆర్‌సీబీ ఫ్రాంచైజీ, డొమెస్టిక్ టీ20లను కలిపి కోహ్లీ ఈ పరుగులు సాధించాడు. టీ20 క్రికెట్‌లో అత్యధిక పరుగులు (14562 పరుగులు) చేసిన రికార్డు కరీబియన్ లెజెండ్ క్రిస్ గేల్ పేరిట ఉంది. గేల్ తర్వాత షోయబ్ మాలిక్ (13360), కీరన్ పొలార్డ్ (12900), అలెక్స్ హేల్స్ (12319), డేవిడ్ వార్నర్ (12065) ఉన్నారు. భారత బ్యాట్స్‌మెన్లలో కోహ్లీ తర్వాత రోహిత్ శర్మ (11156 పరుగులు) రెండో స్థానంలో ఉన్నాడు. శిఖర్ ధావన్ (9645 పరుగులు) మూడో స్థానంలో నిలిచాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ 15 పరుగులు చేస్తే ఐపీఎల్‌లో సీఎస్‌కేపై 1000 పరుగులు కూడా పూర్తి చేసినట్లు అవుతుంది.



టీ-20 క్రికెట్‌లో అత్యధిక పరుగులు

- క్రిస్ గేల్- 463 మ్యాచ్‌లు, 14562 పరుగులు, 36.22 సగటు, 22 సెంచరీలు, 88 అర్ధసెంచరీలు. - షోయబ్ మాలిక్- 542 మ్యాచ్‌లు, 13360 పరుగులు, 36.40 సగటు, 83 అర్ధశతకాలు - కీరన్ పొలార్డ్- 660 మ్యాచ్‌లు, 12900 పరుగులు, 31.46 సగటు, 1 సెంచరీ, 59 అర్ధశతకాలు - అలెక్స్ హేల్స్- 449 మ్యాచ్‌లు, 12319 పరుగులు, 29.68 సగటు, 6 సెంచరీలు, 78 అర్ధసెంచరీలు. - డేవిడ్ వార్నర్- 370 మ్యాచ్‌లు, 12065 పరుగులు, 37.12 సగటు, 8 సెంచరీలు, 101 అర్ధసెంచరీలు.

-విరాట్ కోహ్లీ- 376 మ్యాచ్‌లు, 11994 పరుగులు, 41.21 సగటు, 8 సెంచరీలు, 91 అర్ధసెంచరీలు. ఐపీఎల్ 2024లో విరాట్ కోహ్లీ ఆడటంపై ఆర్సీబీ అభిమానుల్లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. దక్షిణాఫ్రికా, ఆర్‌సీబీ మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్‌కు కూడా కోహ్లీపై అపారమైన నమ్మకం ఉంది. శుక్రవారం (మార్చి 22) నుంచి ప్రారంభమయ్యే ఐపీఎల్‌లో కోహ్లీ అత్యుత్తమ ప్రదర్శన ఇస్తాడని డివిలియర్స్ ఆశాభావం వ్యక్తం చేశాడు.

## మరో ప్రపంచ రికార్డు అంచున ఎంఎస్ ధోనీ

ఐపీఎల్ 2024కి ముందు ఎంఎస్ ధోని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఈ సీజన్‌లో మహీ ఆటగాడిగా తన ప్రతిభను కనబరచనున్నాడు. కెప్టెన్సీ భారం నుంచి విముక్తి పొందిన ధోనీ.. మరోసారి సుదీర్ఘ సిక్సర్లు బాదాలని అభిమానులు ఆశిస్తున్నారు. దీంతో పాటు వికెట్ వెనుక చిరుతపులిలాంటి మహి చురుకుదనాన్ని చూసేందుకు అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌లో ఇప్పటి వరకు ఎవరూ చేరుకోలేని స్థానాన్ని ధోనీ సాధించే అవకాశం ఉంది.ఐపీఎల్ 2024లో ఎంఎస్ ధోని మరో ప్రపంచ రికార్డు సృష్టించనున్నాడు. ఐపీఎల్‌లో వికెట్ కీపర్‌గా, ధోనీ 138 క్యాచ్‌లు, బ్యాట్స్‌మన్‌ను 42 సార్లు స్టంప్ చేశాడు. ఐపీఎల్‌లో అత్యధికంగా అవుట్ చేసిన ఆటగాడిగా మహీ రికార్డు సృష్టించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌లో వికెట్ వెనుక నుంచి మరో నలుగురు బ్యాట్స్‌మెన్‌ల ఇన్నింగ్స్‌ను ముగించడంలో ధోనీ విజయవంతమైతే, %ు%-20 క్రికెట్‌లో 300 అవుట్‌లు చేసిన ప్రపంచంలోనే మొదటి వికెట్ కీపర్‌గా నిలవనున్నాడు. టీ-20 క్రికెట్‌లో ఇప్పటివరకు మొత్తం 296 వికెట్లు తీసిన ధోనీ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో మహీ తర్వాత, వికెట్ వెనుక నుంచి మొత్తం 276 వికెట్లు తీసిన దినేష్ కార్తీక్ పేరు ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్ మాజీ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్ పేరు మూడో స్థానంలో నమోదైంది. ఎంఎస్ ధోని ఐపీఎల్ 2024లో ఆటగాడిగా చివరిసారిగా కనిపిస్తాడని చాలా మంది భావిస్తున్నారు. గత సీజన్ ముగింపులో, ధోనీ తన అభిమానుల కారణంగా ఈ లీగ్‌లో మరో ఏడాది ఆడాలనుకుంటున్నట్లు చెప్పాడు. సీఎస్కే కెప్టెన్సీ నుంచి కూడా ధోనీ తప్పుకున్నాడు. ఆ తర్వాత ఈ సీజన్ ధోనీకి చివరి సీజన్ అని అందరూ నమ్ముతున్నారు. మహీ కెప్టెన్సీలో ఐదుసార్లు చెన్నై ఛాంపియన్‌గా నిలిచింది.

## సీఎస్కే జట్టులోకి పేసర్ మతీశా పతిరణ

ఐపీఎల్‌లో తొలి మ్యాచ్‌కు ముందు చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు గుడ్‌న్యూస్ వచ్చింది. గాయం కారణంగా జట్టుకు దూరమైన యంగ్ పేసర్ మతీశా పతిరణ ఫిట్‌నెస్ సాధించాడు. ఈ విషయాన్ని పతిరణ మేనేజర్ ట్విట్టర్ వేదికగా ప్రకటించాడు. అయితే పతిరణకు లంక బోర్డు క్లియరెన్స్ ఇచ్చిన తర్వాతే అతడు సీఎస్కే జట్టులో చేరనున్నాడు. దీంతో ఒకట్రెండు మ్యాచ్‌లకు పతిరణ దూరమయ్యే అవకాశం ఉంది.ఇదిలా ఉండగా.. ఐపీఎల్ 2024 మహా సంగ్రామం నేటి నుంచి ప్రారంభం కానుంది. టోర్నీ తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో ఏ జట్టు గెలుస్తోందనని క్రికెట్ అభిమానులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. సీఎస్కే కెప్టెన్‌గా ఎంఎస్ ధోని తప్పుకున్న సంగతి తెలిసిందే. సీఎస్కే కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్ వ్యవహరించనున్నాడు. ఈ క్రమంలో ధోని ఎలా బ్యాటింగ్ చేస్తారో, హెలికాప్టర్ షాట్ల గురించి అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఏది ఏమైనా సీఎస్కే హాట్ ఫేవరేట్‌గా నేడు బరిలోకి దిగనుంది.

## ఎంఎస్ ధోని మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు

ఐపీఎల్ 2024 ప్రారంభ మ్యాచ్‌తో ఎంఎస్ ధోని మరోసారి క్రికెట్ మైదానంలోకి రావడానికి సిద్ధంగా ఉన్నాడు. ఆర్సీబీ, సీఎస్కే మధ్య జరిగే ఈ బ్లాక్‌బస్టర్ మ్యాచ్‌కు ముందు, భారత మాజీ బ్యాట్స్‌మెన్ సురేష్ రైనా ఎంస్ ధోనీకి ప్రత్యేక విజ్ఞప్తి చేశాడు. ఆర్సీబీతో టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్‌కు ముందు ధోనీ చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీని రుతురాజ్ గైక్వాడ్‌కు అప్పగించిన సంగతి తెలిసిందే. ఐపీఎల్ 2024లో ధోని నుంచి తన అంచనాలను రైనా వ్యక్తం చేశాడు. ఈ సారి జట్టుకు కెప్టెన్‌గా ధోనీ ఉండనందున ఈ సారి దూకుడుగా ఆడగలడని సురేష్ రైనా తన అభిప్రాయాన్ని చెప్పారు. సీఎస్కే ఈ సీజన్‌లో కూడా తన ఛాంపియన్‌షిప్ మనస్తత్వాన్ని కొనసాగించాలని ఆశిస్తున్నానన్నాడు. రైనా మాట్లాడుతూ.. ఎంఎస్ ధోని మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడని.. ధోని ఆర్డర్‌లో ఉన్నతంగా బ్యాటింగ్ చేయడాన్ని తాను చూడాలనుకుంటున్నానని తన మనస్సులోని కోరికను బయటపెట్టారు. చివరి రెండు ఓవర్లకే కాదు ఐదు ఓవర్ల పాటు ఎంఎస్ ధోని బ్యాటింగ్‌ను చూడాలని ప్రపంచం మొత్తం కోరుకుంటోందన్నారు. ధోని క్రీజులోకి వచ్చినప్పుడు స్థిరపడటానికి కొంత సమయం పడుతుంది. ఆ తర్వాత ధోని హెలికాప్టర్ షాట్లను ఆస్వాదించవచ్చని రైనా చెప్పుకొచ్చాడు. ధోనికి ఆపరేషన్ జరిగింది.. కెప్టెన్‌గా కూడా లేడు.. కాబట్టి ఇది ధోనికి పెద్ద ఐపీఎల్ అవుతుందన్నాడు. సీఎస్కే తన వారసత్వాన్ని మరింత కొనసాగించాలని ఆశిస్తున్నానని చెప్పాడు. రుతురాజ్, శివమ్ దూబే, డారిల్ మిచెల్ తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తించినప్పుడు ఇది జరుగుతుందని రైనా పేర్కొన్నాడు. చెపాక్‌లో సీఎస్కేను ఆర్సీబీ ఓడించగలదా అని అడిగిన ప్రశ్నకు రైనా సమాధానం ఇచ్చాడు. చెపాక్‌లో సీఎస్కే ఆడిన 64 మ్యాచ్‌లలో 45 గెలిచింది. రైనా మాట్లాడుతూ.. సీఎస్కేను ఓడించే జట్టు ఆర్సీబీకి ఉందని తాను భావిస్తున్నానన్నారు. అదే కాకుండా ఇప్పుడు కెప్టెన్ ధోని కాదు.. రుతురాజ్ కావడంతో ప్రత్యర్థి జట్టు ధైర్యం కొంచెం పెరుగుతుందని తన మనస్సులోని భావనను తెలిపాడు. విరాట్ కోహ్లీ రెండు నెలల విరామం తర్వాత ఆర్సీబీ కోసం పోటీ క్రికెట్‌కు తిరిగి రానున్నాడు. గత ఐపీఎల్ నుంచి విరాట్ కేవలం రెండు టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 37 ఏళ్ల ఆటగాడు ఫాఫ్ డు ప్లెసిస్‌తో కలిసి విరాట్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తాడని భావిస్తున్నట్లు చెప్పాడు. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో శుక్రవారం రాత్రి 8 గంటలకు సీఎస్‌కే, ఆర్‌సీబీ మధ్య ప్రారంభ మ్యాచ్ ప్రారంభం కానుంది.

## దోనీవి అన్నీ షాకింగ్ నిర్ణయాలే!

ఎంఎస్ ధోని మరోసారి అందరికీ షాకిస్తూ కెప్టెన్సీ నుంచి హఠాత్తుగా తప్పుకున్నాడు. ఐపీఎల్ ప్రారంభానికి కొన్ని గంటల ముందు మహీ చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. మహి మనసులో ఏముందో ఎవరికీ తెలియదు. ఎంఎస్ ధోనీ తన జీవితంలోని ప్రతి ప్రధాన నిర్ణయాన్ని ఎవరికీ తెలియకుండా హఠాత్తుగా ఈ పద్ధతిలోనే తీసుకున్నాడు. క్రికెట్‌లోకి వచ్చాక కూడా పెద్ద జుట్టుతో శాశ్వతంగా కీపర్ బ్యాట్స్‌మెన్‌గా ఆడేందుకు సిద్ధమయ్యాడు. వృత్తిపరంగానే కాదు, వ్యక్తిగత జీవితంలోనూ ధోని ఇలాంటి రహస్య నిర్ణయాలను తీసుకున్నాడు. జులై 4, 2010న ఎంఎస్ ధోనీ ప్రైవేట్ ఈవెంట్‌లో సాక్షిని వివాహం చేసుకున్నాడు. కొంత మంది బంధువులు, సన్నిహితులు మాత్రమే వివాహానికి హాజరయ్యారు. ఆయనకు ఇప్పుడు ఒక కుమార్తె కూడా ఉంది. ఆమె పేరు జీవా. ధోనీ తన జీవితాన్ని చాలా వ్యక్తిగతంగా ఉంచుకుంటాడు.2014లో భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. 35 ఏళ్ల ధోనీ కెరీర్ దూసుకుపోతోంది. అంతా బాగానే ఉంది, కానీ సిరీస్ మధ్యలో, ధోని అకస్మాత్తుగా రిటైర్మెంట్ ప్రకటించాడు. ఈ నిర్ణయంపై క్రికెట్ ప్రపంచం ఆశ్చర్యపోయింది. నాలుగు టెస్టుల సిరీస్‌లో మూడో మ్యాచ్ ముగిసిన వెంటనే, అతను టెస్టుకు వీడ్కోలు పలికాడు.

## ఒక్కరోజు మీ ఆయన్ను పంపరూ... నెటిజన్ పోస్ట్‌కు కుదరదన్న జ్యోతిక


18 ఏళ్ల క్రితం విడుదలైన 'నువ్వు నేను ప్రేమ'లో జంటగా నటించి ప్రేక్షకులను అలరించారు సూర్య, జ్యోతిక. ఫీల్‌గుడ్ ప్రేమకథా చిత్రంగా తెరకెక్కిన ఈ చిత్రంలో వారు భార్యాభర్తలుగా కనిపించారు. ఇందులోని ఓ సన్నివేశంలో జ్యోతిక తన భర్తను.. ఒక్కరోజుపాటు ఆయనను మాజీ ప్రేయసి వద్దకు పంపిస్తుంది. ఈ సన్నివేశాన్ని గుర్తు చేస్తూ తాజాగా ఓ యువతి జ్యోతికకు పోస్ట్ పెట్టింది. 'సైతాన్' సక్సెస్ ఎంజాయ్ చేస్తున్నారు నటి జ్యోతిక. చిత్రబృందాన్ని మెచ్చుకుంటూ గురువారం ఆమె ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. దీనిపై ఓ నెటిజన్ స్పందిస్తూ.. 'మేడమ్.. 'నువ్వు నేను ప్రేమ'లో మాదిరిగా సూర్యను ఒక్కరోజు నాకు అప్పగిస్తారా? ఎందుకంటే 15 ఏళ్ల నుంచి ఆయనకు నేను వీరాభిమానిని' అని కామెంట్ పెట్టింది. అది కుదరదు అంటూ జ్యోతిక రిప్లై ఇచ్చారు. ఆమె నుంచి రిప్లై వచ్చేసరికి ఆ యువతి సంబరపడింది. ఓ మై గాడ్.. ఆయన ఎప్పటికీ మావాడే అని పేర్కొంది.






## సైలెంట్‌గా ఓటిటిలోకి ఆపరేషన్ వాలంటైన్

హీరో వరుణ్ తేజ్ , మాజీ మిస్ యూనివర్స్ మానుషి చిల్లర్ నటించిన చిత్రం ఆపరేషన్ వాలెంటైన్ . వార్ డ్రామా నేపథ్యంలో పాన్ ఇండియా కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రానికి శక్తి ప్రతాప్ సింగ్ హడ దర్శకత్వం వహించాడు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్కు డెడికేట్ చేస్తూ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చి 2న గ్రాండ్‌గా విడుదలైంది. కాగా ఇప్పుడు సైలెంట్‌గా ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తోంది. కేవలం 20 రోజుల్లోనే పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలోకి డిజిటల్ డెబ్యూ ఇచ్చింది. ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. త్వరలోనే దక్షిణాది ప్రధాన భాషల్లో రిలీజ్ చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు మేకర్స్. ఇక హిందీ వెర్షన్ థియేటర్లలో విడుదలైన తర్వాత 56 రోజులకు డిజిటల్ డెబ్యూ ఇవ్వనుంది. ఈ చిత్రంలో నవ్‌దీప్, రుహానీ శర్మ, పరేశ్ పహుఅ, శతఫ్ ఫిగర్, సంపత్, అలీ రెజా కీలక పాత్రల్లో నటించారు. ఏరియల్ డ్రామాగా వచ్చిన ఈ మూవీ మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. మరి ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ రాబట్టుకుంటుందో చూడాలి. ఆపరేషన్ వాలెంటైన్ లో వరుణ్ తేజ్ ఫైటర్ పైలట్‌గా నటించగా.. మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్‌గా కనిపించింది. వాస్తవ సంఘటనల స్ఫూర్తితో తెలుగు, హిందీ బై లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కిన ఈ మూవీని యాడ్ ఫిల్మ్ మేకర్, సినిమాటోగ్రఫర్, వీఎఫ్ఎక్స్ స్పెషలిస్ట్ శక్తి ప్రతాప్ సింగ్ హడ డైరెక్ట్ చేశాడు. ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్-రెనాయ్‌సెన్స్ పిక్చర్స్ బ్యానర్లపై సందీప్ ముద్ద, నందకుమార్ అబ్బినేని తెరకెక్కిస్తున్నారు. వరుణ్ తేజ్ ప్రస్తుతం పలాస 1978 ఫేం కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ మట్కాలో కూడా చేస్తున్నాడు. ఈ మూవీని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు.




EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com